DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER PAGES
FILE COPY

సంపుటం 12 సంచిక 263

రిజిస్టర్ నం. H 45

గోలకొండపత్రిక

15-10-1959 హైదరాబాదు గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడి ఎం. ఏ

4 పేజీలు
7 నయా పైసలు

రాజస్థాన్‌లో వయోజన విద్యావ్యాప్తి

జైపూర్, అక్టోబర్ 14. రాజస్థాన్‌లో యిటీవల నెలకొల్పబడిన పంచాయితీ సమితులు గ్రామీణ ప్రాంతాలలో 3 లక్షల మంది వయోజనుల్ని విద్యావంతుల చేయాలనే ఆక్షరాస్యతా కార్యక్రమాన్ని రూపొందించినవి. తృతీయ పంచవర్షప్రణాళికాంతానికి గ్రామీణ వయోజనులలో నాల్గింట ఒక వంతు మందిని అక్షరాస్యుల చేయాలనే లక్ష్యంతో యీ కార్యక్రమం చేపట్టబడింది. ప్రతి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడూ తన ప్రాంతంలో ఒక వయోజన సాంఘిక విద్యా కేంద్రాన్ని నెలకొల్పి ఏటా అధమం 20 మందికైనా విద్యగరపాలని యీ కార్యక్రమము సూచిస్తున్నది.

వరదబాధితులకు ఖైదీల విరాళం

బొంబాయి, అక్టోబర్ 14

గ్రేటర్ బొంబాయిలోని ఆర్థర్ రోడ్ జైలులోనిఖైదీలు రాష్ట్రంలోని వరదబాధితులకు రు. 214 విరాళం యిచ్చారు. ఈ మొత్తం బొంబాయి ముఖ్యమంత్రి పార్లమెంటరీ కార్యదర్శికి పంపించబడింది.

బొంబాయి సమీపంలోని జోగేశ్వరి పారిశ్రామికగృహానికి చెందిన అంధులు తమ ఒకరోజు ఆదాయం రు. 50 లను వరదబాధితులకు పంపించారు.

పాకిస్థాన్ భారతదేశాలమధ్య చక్కని పొరుగు సంబంధాలు

నెహ్రూ-అయూబ్‌లు ఆశించిన విధాన నెలకొనగలవనిఆశాభావం

నేడు ప్రారంభమయ్యే సరిహద్దుచర్చలలో పాల్గొనడానికివచ్చిన పాకిస్తాన్ ప్రతినిధి వర్గం నాయకుడు షేక్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 14

నెహ్రూ-అయూబ్‌ఖాన్‌లు వాంఛించిన మంచి యిరుగుపొరుగు సంబంధాలు రేపు యిక్కడ ప్రారంభమయ్యే తూర్పుసరిహద్దు చర్చలలో సాధించబడవచ్చుననే ఆశాభావాన్ని పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ కె.ఎం. షేక్ వెలిబుచ్చారు.

పాకిస్తాన్ దేశీయాంగ మంత్రి అయిన షేక్ మరి ఆర్గురు సభ్యులతో నేటి సాయింత్రం కరాచీనుండి విమానంలో యిక్కడికి రాగానే సరిహద్దు సమస్య చర్చలలో పాల్గొనే భారత ప్రతినిధివర్గం నాయకుడైన కేంద్ర ఉక్కు గనులమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ప్రభృతులు స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంలో జనరల్ షేక్ సైనిక వందనాన్ని స్వీకరించారులో రాష్ట్రపతిభవనానికివెళ్ళారు అక్కడే పాకిస్తాన్ ప్రతినిధివర్గసభ్యులు ప్రభుత్వ అతిథులుగాఉంటారు-

జనరల్ షేక్ విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో సెప్టెంబర్ 1వతేదీన పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్, భారత ప్రధాని నెహ్రూ సమావేశమై ఉభయదేశాల తూర్పు సరిహద్దులో తరచు ఏర్పడుతున్న సంఘటనల్ని నిర్మూలించడానికి ఉన్నతస్థాయి సమావేశం జరగాలని అంగీకరించిన ఫలితంగా తానిక్కడికి వచ్చానన్నారు- భారత దేశంతో మాకుగల విభేదాల్ని పరిష్కరించుకోవాలని సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పాలని తాము హృదయపూర్వకంగా కోరుతున్నామన్నారు-

.....

భార్యశీలాన్నిశంకించి ముక్కుకోసిన భర్త

హైదరాబాద్, అక్టో 14

బాలయ్య అనేవాడు తన భార్య గౌరమ్మ శీలాన్ని శంకించి నేడు తన యింట్లో ఆమెముక్కును కోశాడు. గాయపడిన గౌరమ్మను నరోజినీదేవి ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు బాలయ్యను అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిలకలగూడలో స్త్రీ శవం

నిజాంపాబాద్ చిలకలగూడలోని ఒక బావిలో నిన్న రాజమ్మ అనే స్త్రీ శవం పడిఉంది- ఆమె తనప్రియునితో అంతకుముందు వివాదపడిందట. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు-

స్త్రీ గురించి యిద్దరి కొట్లాట

ఒకస్త్రీగురించి గోపాల్, బాలయ్య అనే వారు కొట్లాడుకొన్నారు. గోపాల్‌కు కత్తిపోట్లు తగిలి ఆసుపత్రిలో చేర్చుకోబడినాడు. రైల్వే ఉద్యోగి అయిన బాలయ్యను అరెస్టు చేసి జామీనుపై విడుదలచేశారు.

పీరన్‌పల్లిలో హత్య

విశాఖపట్నం జిల్లా పర్గిగల పీరన్‌పల్లిలో అక్టోబర్ 9 వతేదీన సత్యయ్య అనే వానిని ఎవరో హత్యచేసి మృతదేహాన్ని తాలేపల్లి గ్రామం వెలుపల పారవేశారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఉక్కు ఇనుము కర్మాగారాల ప్రతినిధుల సదస్సు

జమ్షెడ్‌పూర్, అక్టోబర్ 14

జమ్షెడ్‌పూర్, దుర్గాపూర్, బర్నాపూర్, భిలాయి, రూర్కెలా, భద్రావతులలోని ఆరు ఉక్కుకర్మాగారాల ప్రతినిధుల తొలి సదస్సుకు ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు రామానుజం ప్రారంభోత్సవం చేశారు.

ఈఉక్కు ఇనుము కర్మాగారాల కార్మిక ప్రతినిధుల సదస్సు ఒక ఫెడరేషన్‌ను జాతీయ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మైకేల్ జాన్ అధ్యక్షతన ఏర్పరచినది.

గాంధీ వర్ధంతి సేకరణ కమిటీ కృషి ప్రశంస

పని పూర్తయినందున 15 వ తేదీతో కార్యాలయం రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 14

మహాత్మాగాంధీ రచనలు, ఉత్తరాల సేకరణ ఆంధ్రప్రదేశ్ కమిటీ అద్వితీయమైన కృషి చేసిందని నేడొక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసించినది 1958 లో ప్రభుత్వం నియమించిన యీ కమిటీకి ప్రఖ్యాత పత్రికా రచయిత, మద్రాసు ప్రభుత్వ మాజీ పార్లమెంటరీ కార్యదర్శి అయిన శ్రీ కొల్లాయిడి లింగరాజు కార్యదర్శిగా ఉన్నారు. సెక్రటేరియట్‌లో సేకమిటీ కార్యాలయం నెలకొల్పబడింది-కార్యదర్శి ఒక స్టెనోగ్రాఫర్, ఒక యు. డి. గుమస్తా సహాయంతో గాంధీజీ లేఖలు రచనల సేకరణ పనిని త్వరిత గతిని పూర్తిచేశారు.

విస్తృతమైన యీ సేకరణ పని పూర్తిఅయినందున 1959 అక్టోబర్ 15 న కమిటీ కార్యాలయాన్ని మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించినది. అంటే అక్టోబర్ 16 నుండి యిక కమిటీ పనిచేయదు.

మహాత్మాగాంధీ వ్రాసిన లేఖలు, యితర సమాచారం ఉన్న వ్యక్తులు యికముందు ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి, హైదరాబాద్-22 చిరునామాకు పంపించవచ్చును. ఆ ఉత్తరాలు భారతప్రభుత్వం ప్రచురిస్తున్న మహాత్మాగాంధీ [వర్ధంతి] గ్రంథాలలో చేర్చబడుతాయి.

ఇండియా-పాకిస్తాను ఆర్థిక సమస్యలు

అధికారస్థాయిలో నేటినుండి కరాచీలో చర్చలు

కరాచీ, అక్టోబర్ 14

ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య ఆర్థిక సంబంధమైన సంప్రతింపులు అధికారస్థాయిలో అక్టోబరు 15 నుండి మూడు రోజుల పాటు కరాచీలో జరుగగలవు- విభజన సందర్భంపు ఋణాన్ని గురించి ప్రధానంగా చర్చలు జరుగుతాయి

న్యూఢిల్లీలో కిందటి ఆగస్టులో ఉభయదేశాల ఆర్థిక మంత్రులు సమావేశమైనప్పుడు అనిశ్చితంగా వున్న ఆర్థిక సమస్యలు ముఖ్యంగా విభజనకు సంబంధించిన ఋణం విషయంలో ఉభయులు తిరిగిచర్చించడానికిముందు అధికారస్థాయిలో తిరిగి పరిశీలించాలని నిర్ణయించారు-

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శాఖాలు ముగ్గురు ఉన్నతోద్యోగులు ప్రత్యేక కార్యదర్శి శ్రీఎం-బి-రంగాచారి, సంయుక్త కార్యదర్శి, శ్రీ శివ వాఖ్ సింగ్, అండర్ సెక్రటరీ, శ్రీ ఆర్- శరణ్ నేడు కరాచీ చేరుకొన్నారు- ——

బొంబాయిలో ఆంధ్ర ప్రదేశ్ రైతులు

బొంబాయి, అక్టో 14

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 500 మంది రైతులు ప్రత్యేక రైలులో మూడు రోజుల పర్యటన నిమిత్తం నేడు బొంబాయి వచ్చారు- వారిక్కడ ఏరీ పాలకులనీ, యితర ప్రదేశాలుచూసి రాష్ట్రంలోని యితర ప్రాంతాల్ని కూడ సందర్శిస్తారు-

ఢిల్లీలో ఆంధ్ర రైతులు

నిజామాబాద్ జిల్లాకు చెందిన రైతులు యిటీవల ఢిల్లీ ప్రధాని, రాష్ట్రపతి, కాంగ్రెసు అధ్యక్షురాలు, కేంద్ర వ్యవసాయ మంత్రినీ కలుసుకొన్నారు-

ఋషీకేశ్, కురుక్షేత్ర, భాక్రానంగల్ డాంలనుకూడ వారు సందర్శించారు-



షాద్‌నగర్‌లో ప్రజాస్వామ్యాధికార వికేంద్రీకరణకు ప్రారంభోత్సవం జరుపడానికి ముందుగా గాంధీజయంతినాడు ప్రధాని శ్రీనెహ్రూ ఆటువంటి పథకానికి జ్యోతి వెలిగించడంద్వారా రాజస్థాన్‌లోని నాగౌర్‌లో ప్రారంభోత్సవం జరిపారు-

పశ్చిమబెంగాల్ లో 13 లక్షల 38 వేల ఎకరాల ముంపు

వరి ఉత్పత్తికి కలిగిన నష్టం ఆరులక్షలుంటుందని రాష్ట్ర ఆహారమంత్రి శ్రీకాంతిఘోష్ అంచనా

కలకత్తా, అక్టోబర్ 14

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని 8 వరద పీడిత ప్రాంతాల్లోనూ 13 లక్షల 38 వేల ఎకరాల పంట భూమి నీటమునిగి పోయినట్లు రాష్ట్ర సచివాలయానికి నేడు జిల్లాలనుండి చేరిన వార్తల వల్ల తేలింది.

ఈ ముంపువల్ల పంట పొలాల్లో ఉన్నపంట నష్టం విలువ [బియ్యం] 4 లక్షల 72 వేల రూపాయలనికూడా అంచనా వేశారు- రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ తరుణ కాంతిఘోష్ నాలుగు రోజుల వరద ప్రాంత పర్యటన ముగించుకొని నిన్ననే కలకత్తా వచ్చారు- ఇంకా కొన్ని ప్రాంతాలకు పోయే అవకాశాలు లేవనీ కాగా నష్టం వివరాలు అందడానికి అవకాశం లేకపోయిందనీ ఆయన అన్నారు

వరి ఉత్పత్తి నష్టపోయిన విలువ ఆరు లక్షల వరకూ ఉండవచ్చునని ఆయన పేర్కొన్నారు- 30 వేల మట్టి ఇళ్ళు కూలిపోయాయి-

పశ్చిమబెంగాల్‌లోని 10 జిల్లాల్లోని 70 మున్సిపాల్టీ ప్రాంతాల్లో ఇప్పుడు కలరా వ్యాపించే ప్రమాదం ఏర్పడిందనికూడా తెలుస్తున్నది- మూడు నెలలపాటు యీ కలరా నిరోధానికి శాస్త్రాత్మక కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి-

ఇప్పుడు ముంపుపాలైన ప్రాంతాల్లోని వరదనీటిని బయటికి తోడివేయడం ఒక ప్రధాన సమస్య అనికూడా శ్రీ ఘోష్ చెప్పారు- రైతులు మరో పంట వేసుకోడానికి వీలుగా 20 వేల మణుగుల కాయధాన్యాలు, 20 వేల మణుగుల గోధుమల విత్తనాలు పంపాల్సిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయన అన్నారు- వారి విత్తనాలు రాష్ట్రంవద్ద ఉన్నాయట-

వరదబాధితులకు రు. 81 లక్షలమంజూరి

కలకత్తా, అక్టో 14

పశ్చిమ బెంగాల్‌లోని 9 వరద బాధిత జిల్లాలకు సహాయ పనుల నిమిత్తం అక్టోబరు 12 వరకూ మొత్తం రు. 81 లక్షలు కేటాయించబడినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది- అందులో రు- 12.8 లక్షలు వ్యవసాయ ఋణాలుగా కేటాయించబడినవి-

—...

హైదరాబాద్ కలక్టర్ గా

ఉండిన మేజర్ ఎన్- కె- గురుస్వామి కార్మిక కమిషనర్‌గా భార్గవీ సుకొన్నారు-

అస్సాం కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారం

శక్తికొలదీ సరిహద్దు రాష్ట్రానికి సేవ చేస్తానని శ్రీ నగేశ్

షిల్లాంగ్, అక్టో 14

జనరల్ ఎస్-ఎం- శ్రీనగేశ్ నేటి ఉదయం రాజభవన్‌లో పలుపురు అధికారులు, అనధికార ప్రముఖుల సమక్షంలో అస్సాం గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం శాసనసభ్యుల ప్రధాన వ్యాయమూర్తి హాలిరాందేకా శ్రీ నగేశ్‌చే ప్రమాణం చేయించారు- ఆ తరువాత రాజభవనంపై గవర్నర్ పతాకం ఎగిరింది. 17 తుపాకులు పేల్చబడినవి-

ఆ వెంటనే గవర్నర్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి- చాలిహాకు పరిచయం చేయబడినారు. శ్రీ చాలిహా ఆ తరువాత మంత్రిమండలి సభ్యుల్ని కొత్త గవర్నర్‌కు పరిచయం చేశారు.

ముఖ్యమైన యీ రాష్ట్రానికి సాధ్యమైనంత సేవ చేయగలనని శ్రీ నగేశ్ అన్నారు.

ఈ సరిహద్దు రాష్ట్రానికేగా బాధ్యతల్ని స్వీకరించి నందుకు జనరల్ శ్రీ నగేశ్‌ను ముఖ్యమంత్రి శ్రీ చాలిహా అభినందించారు. శ్రీమతి శ్రీ నగేశ్‌ను ఆహ్వానిస్తూ ఆమె యీ రాష్ట్రం సంఘ సంక్షేమ కృషి చేపట్ట గలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

దేశరాజకీయ పరిస్థితి పరిశీలన

నేడే ప్రజాసోషలిస్టుపార్టిజాతీయ కార్యవర్గం తీర్మానంవిడుదల

బొంబాయి, అక్టో 14

ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడిక్కడ రెండో రోజున సమావేశమై వచ్చేనెల ప్రారంభంలో జరిగే భారతదేశంలోని సోషలిస్టు ఉద్యమ రజతోత్సవాల కార్యక్రమాన్ని పరిశీలించినది. నేడు దేశంలోని రాజకీయ పరిస్థితిని సమీక్షించినది,

చర్చ లేపుకూడ జరుగుతుందనీ, ఆ తరువాత ఒక తీర్మానం విడుదలచేయబడుతుందనీ ఒక ప్రతినిధి అన్నారు.

స్వతంత్రపార్టీ స్థాపన, భారత సరిహద్దుపై చైనా దురాక్రమణ, ఆర్థిక సమస్యలు, తిండిగింజల ధరల పెరుగుదలను గురించి పార్టీ అభిప్రాయాలు ఆ తీర్మానంలో పేర్కొనబడుతాయన్నారు-

రోంలో జరిగే ఆహార వ్యవసాయ మహాసభ

పాల్గొనడానికి యీ నెల చివరివారంలో కేంద్రమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 14

రోంలో జరగనున్న ఎఫ్. ఏ. ఓ. మహాసభలో పాల్గొనే నిమిత్తం భారత ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్- కె. పాటిల్ యీ నెల చివరి వారంలో బయలుదేరి వెళ్ళగలరు ఆ మహాసభ మూడు వారాలపాటు జరుగుతుంది-

శ్రీ పాటిల్ నాయకత్వంవహించే భారత ప్రతినిధివర్గంలో పాటియాలా మహారాజు, రాజా సురేందర్ సింగ్, భారత ప్రభుత్వ వ్యవసాయ ఉత్పత్తి సలహాదారు, కె- ఏ- నెహామహా, ఆర్థిక సలహాదారు ఆర్- ఎన్ పోదువాల్ ఉంటారు.

ఆహార వ్యవసాయం విషయమై ప్రపంచ పరిస్థితి, జనాభా అభివృద్ధి దృష్ట్యా ఆహారోత్పత్తి, ధరల స్థిరీకరణ మున్నగు అంశాలు పరిశీలించబడుతాయి.

ఈ మహాసభకు హాజరైన తరువాత శ్రీ పాటిల్ వాషింగ్టన్ వెళ్లుతారు- అమెరికాలో ఉండగా ఆయన భారతదేశంలో 50 లక్షల టన్నుల తిండి గింజలతో అమెరికా ఆహార భాండారకుల్ని ఏర్పాటు చేసే విషయమై అమెరికా అధికారులతో చర్చిస్తారు.

ఈ విషయమై శ్రీ పాటిల్ యిక్కడి అమెరికా రాయబారి ఎల్స్‌వర్తు బంకర్ ప్రభృతులతో చర్చలు జరిపారు కూడ.

చక్కెరకృత్రిమ కొరత తొలగించబడింది

కార్పొరేషన్ ప్రచార కమిటీ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 14

కార్పొరేషన్ సరసధర షాపుల్ని నెలకొల్పి తగినంత చక్కెరను సరఫరా చేయడంతో చక్కెర ధరలు అదుపులోనికి వచ్చినవని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రచార సంఘం ప్రకటించినది.

అందరి సహకారంతో చక్కెర కృత్రిమకొరత తొలగించబడిందనీ, గోధుమ సమస్యకూడ కార్పొరేషన్ డిపోలనే దానిని అప్పగిస్తే తీరిపోతుందనీ ప్రచార సంఘం పేర్కొన్నది.

బ్రిటిష్ మంత్రివర్గంలో మార్పులు

లండన్, అక్టో 14

బ్రిటిష్ మాజీ కార్మికమంత్రి మాక్‌లియడ్ (45) బ్రిటిష్‌వలస వ్యవహారాల మంత్రిగా అలన్ లెనక్స్ స్థానాన్ని ఆక్రమించారు-

గత వారంలో జరిగిన ఎన్నికలలో కన్సర్వేటివ్ పార్టీ ఘనవిజయాన్ని సాధించడంతో ప్రధాని మాక్మిలన్ నేడు తన మంత్రివర్గంలో కొన్ని మార్పుల్ని ప్రకటించారు. మాజీ రవాణాల మంత్రి హారోల్డు వాట్‌కిన్సన్ చర్చిల్ అల్లుడు డంకన్ సండిస్ స్థానే రక్షణ మంత్రిగా నియమించబడినారు-

కామన్వెల్తు వ్యవహారాల మంత్రి ఎర్ల్‌హోం ఆ పదవితోబాటు కన్సర్వేటివ్ పార్టీ అధ్యక్షుడు విస్కౌంట్ హైల్ షాం నిర్వహిస్తున్న కౌన్సిల్ అధ్యక్ష పదవినికూడ నిర్వహిస్తారు-

విస్కౌంట్ హైల్ షాం ఆర్- ఏ- బట్లర్ స్థానే లార్డ్ సిసిల్ పదవిని స్వీకరించి శాస్త్ర శాఖమంత్రిగా ఉంటారు.

ప్రధాన మంత్రికి అనధికారంగా డిప్యూటీగా ఉన్న ఆర్-ఏ- బట్లర్ తన రెండో పోర్టు ఫోలియో (హోం)ను నిలుపుకొన్నారు. ఆయన కన్సర్వేటివ్ పార్టీ అధ్యక్ష పదవినికూడ స్వీకరించారు.

మాజీ పోస్టుమాస్టర్ జనరల్ ఎర్నెస్టు మార్పెల్స్ వాట్‌కిన్సన్ స్థానే రవాణాల మంత్రిగా నియమించబడినారు. మాజీ పేమాస్టర్ జనరల్ రిజినాల్డ్ మౌల్డింగ్ యిర్‌డేవిడ్ స్థానే వ్యాపార బోర్డు అధ్యక్షుడుగా నియమించబడినారు.

వ్యాపారబోర్డు మాజీ అధ్యక్షుడు సర్ డేవిడ్ ఎక్లిన్ విద్యామంత్రిగా గేథరీ లాయడ్ స్థానాన్ని ఆక్రమించారు- లాయడ్ మంత్రివర్గంనుండి తప్పుకొన్నారు- ఎడ్వర్డుహీత్ ప్రొమోషన్‌పై కార్మికమంత్రిగా నియమించబడ్డారు. సండిస్ పౌర విమాన శాఖ మంత్రిగా నియమించబడినారు.

శ్రీ ఎ.కె- గోపాలన్‌కూ రు 500 జరిమానా

పరువునష్టం దావాలో అలెప్పీ మేజస్ట్రేట్ కోర్టు తీర్పు

అలెప్పీ, అక్టో 14

లోకసభ కమ్యూనిస్టు పక్షం డిప్యూటీ నాయకుడు శ్రీ ఎ. కె గోపాలన్‌కు అలెప్పీ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు పరువు నష్టం కేసులో పినల్‌కోడ్ 500 సెక్షన్ కింద రు. 500 జరిమానా లేదా ఆరునెలల జైలు శిక్ష విధించారు. నేడు విచారణ సందర్భంగా హాజరుగాఉన్న శ్రీ గోపాలన్ జరిమానా చెల్లించివేశారు.

శ్రీ గోపాలన్ అక్టో 28 (1958)న ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అప్పుడు కొట్టాయం డి-ఎస్-పి-గా ఉన్న శ్రీమతి తూర్పుదం మున్నార్ ఎస్టేట్ యజమానులనుండి లంచం పుచ్చుకొని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలుచేసేందుకు పమ్మె చేస్తున్న పర్యక్షల్లమీద కాల్పులుజరిపినట్లు ఆరోపించారు, దీనిపై పరువు నష్టం దావా చేయబడింది.

మేజస్ట్రేట్ తన తీర్పులో ఇలా అన్నారు:

"ఒక్కొక్కప్పుడు మర్యాదస్తులు బాధ్యతగలవారే ప్రభుత్వోద్యోగుల మీద చులకనగా విమర్శలు చేస్తారు. అప్రభుత్వోద్యోగులు తిరిగి అనలేరు కదా అని వారి ధీమా. ఇది మన స్థాయి ఎలా పడిపోతున్నదో తెలిపే సంఘటన. అన్ని రాజకీయ పక్షాల నాయకులూ యీవిషయం ఎంతత్వరగా గ్రహిస్తే అంతమంచిది."

శ్వేతజాతీపీడననుండి నీగ్రోల విముక్తి

అహింసయే సరియైన ఆయుధమని శ్రీ నెహ్రూ

న్యూయార్క్, అక్టోబర్ 14

శ్వేత జాతి పీడన నుండి నీగ్రోలు విముక్తి పొందుటకు అహింసయే తగు ఆయుధమని ప్రధాని నెహ్రూ ఒకఅమెరికన్ వారపత్రికకు ఇచ్చినఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

వర్ణ సమస్యను చర్చిస్తూ ఒక దక్షిణాఫ్రికా మినహా ప్రపంచపు మిగతా ప్రాంతాలలో ఈసమస్య చాలావరకు సామరస్యపూర్వకంగానంతృప్తికరంగా పరిష్కారమైనదని అన్నారు ప్రధాని నెహ్రూ. ఈ ఇంటర్వ్యూలో నెహ్రూ తమ అభిప్రాయాన్ని ఇలా వ్యక్తీకరించారు. "ప్రపంచ పౌరులకు వర్ణసమస్య అందోళనను కలిగిస్తున్నది- ఇది మానవత్వానికే తీరని మచ్చ- దక్షిణాఫ్రికాలోని నీగ్రోలు భారతీయులు ఇతర ఆఫ్రికన్ జాతులకు మాత్రమే కాక ఇతర ఆఫ్రికా దేశాలకు గూడా ఈ సమస్య ప్రభావము వ్యాపిస్తున్నది- వర్ణసమస్య సంతృప్తికరంగా పరిష్కరింప బడనంత వరకు ప్రపంచ శాంతి ఉండిబోదు-

పంజాబ్ పరిశ్రమల అభివృద్ధి పరిశీలన

ఆంధ్ర లఘుపరిశ్రమల మంత్రి వారంరోజుల పర్యటన

చండిఘర్, అక్టో 14

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు పంజాబ్‌లోని పరిశ్రమల అభివృద్ధిని పరిశీలించే నిమిత్తం అక్టోబర్ 19 నుండి 25 వరకూ పంజాబ్‌లో పర్యటిస్తారు.

ఆయన పంజాబ్ పరిశ్రమల మంత్రి శ్రీ మోహన్‌లాల్‌ను అక్టోబర్ 19 న కలుసుకొంటారు.

ఇండో-చైనాసరిహద్దు వివాదం

కమ్యూనిస్టుపార్టీ వైఖరికి కేంద్రహోంమంత్రి పండిత్ పంత్ తీవ్ర విమర్శ

అలహాబాద్, అక్టో 14

ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై భారతకమ్యూనిస్టుపార్టీదోరణి చాలాశోచనీయంగాఉందని అట్టిపార్టీ పట్లతమకు ఏమాత్రం విశ్వాసం లేదని కేంద్ర హోంమంత్రి పండిత్ గోవింద వల్లభపంత్ నిన్న ప్రకటించారు-

ఈ సమస్యపై కమ్యూనిస్టు పార్టీ ఇటీవలచేసిన తీర్మానాన్ని ప్రస్తావిస్తూ హోంమంత్రి పంత్ పైవిమర్శచేశారు- కమ్యూనిస్టుపార్టీ భారతదేశం మక్‌మోహన్ రేఖయే సరిహద్దుగాఉండాలని పట్టుపట్టరాదని సరిహద్దు వివాద పరిష్కారానికై ఉభయప్రభుత్వాలూ సంప్రదింపులు జరుపాలని ఒక తీర్మానము చేసింది.

శ్రీ పంత్ ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు- ఇట్టి తీర్మానం దేశ ఐక్యతకు సంఘటితత్వానికి ప్రమాదకరమని అన్నారు. భారత దేశంపై ఎవరుచెడు దృష్టిని చేయడాన్ని వ్రజలు సహించరని హెచ్చరించారు.

వసంతకుసుమాకరమాత్రలు

వీనియందు మంచి ముత్యముల భస్మము, బంగారు భస్మము మొదలగు విలువగలభస్మములు చేరియున్నవి. మరియు అత్యద్భుతములగు అనుపానములు కూడ చేరియున్నవి. కావున ఇవి తెల్ల కుసుమ, ఎఱ్ఱ కుసుమ గ్రహణివ్యాధులు, రక్తవిరేచనములు, మధుమేహము, అతిమూత్రము శీఘ్రస్ఖలనము శుక్లనష్టము, వీర్యము పలచగ నుండుట కాళ్ళు లాగుట నడుమునొప్పులు, సమస్తమగు మేహవ్యాధులు, సెగ, నోటిపూత రక్తపిత్తము, నేత్రవ్యాధులు, కాళ్ళు చేతులు మంటలు, రక్తదోషములు,చర్మవ్యాధులు, సవాయి వ్యాధులుగాని సెగ వ్యాధులుగాని జీర్ణించుటచేగలిగిన వ్యాధులు క్షయ, శరీరము కుషించుట, పాండువు, కామెర్లు బలహీనత, గుండెదడ, ఉరఃక్షతము, జమ్మెర్లు, ఉన్మాదము, అపస్మారము మూర్ఛ, జ్ఞాపకశక్తి సరిగ లేకపోవుట, నిద్ర సరిగపట్టకపోవుట, శిరస్సు పోటు, పార్శ్వపు నొప్పి మొదలగువ్యాధులను అత్యద్భుతముగా నశింపచేయును. అధికమగు బలమును కలిగించును. శుక్ల దోషములను, గర్భాశయ దోషములను పోగొట్టును. సత్సంతానమును కలిగించును.

60 మాత్రలు రు. 15-0-0 లు

శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు

రాజమండ్రి.

సహకార వ్యవసాయ తీర్మానం

ప్రజలు అనుసరించాలని శ్రీమతి ఇందిరాగాంధి

పాండ్లి, అక్టో 14

వాగపూర్ కాంగ్రెస్ మహాసభలో కాలించబడిన సహకార పేద్య తీర్మానాన్ని ప్రజలు హృదయపూర్వకంగా అవలంబించాలని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ గత రాత్రి స్థానిక కాంగ్రెసు భవనాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు- ఈ భవనము 70 వేలు ఖర్చుచేసి నిర్మించబడింది-

కాంగ్రెసుకు మహాత్ముడు వాయకత్వము వహించిన నాటినుండి ఏ సిద్ధాంతంపోరం కాంగ్రెసు స్థిరంగా నిలిచిందో ఆ సిద్ధాంతాలనే సహకార పేద్య తీర్మానం ప్రతిబింబించుకొన్నదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు- సహకార వ్యవసాయం కాంగ్రెసు ఆదర్శంమంది వైదొలగింపు ఏమీ కాదని ఆమె అన్నారు-

ఈ నాడు సహకార వ్యవసాయ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్న కొందరు -ప్రొఫెసర్ రంగాతో సహా- ము మన కాంగ్రెసు తీర్మానాన్ని ఆమోదించినవారే; ప్రొ॥ రంగా ఆ రోజుల్లో కాంగ్రెసు సహకార వ్యవసాయ ఉపసంఘంలో సభ్యుడుకూడా అనిఆమె అన్నారు-

ఆర్థిక ప్రాముఖ్యంగల ఖనిజాలతో కూడిన రాతిపొరలు

భూగర్భ సర్వేశాఖ పరిశీలన

న్యూఢిల్లీ, అక్టో 14

పశ్చిమ భారతదేశంలోని కలాడ్గీ పొరలలో ఆర్థిక ప్రాముఖ్యంగల అనేక ఖనిజాలుగల రాతిపొరలున్నట్లు భారత భూగర్భ సర్వేశాఖ వారు కనుగొన్నారు. అని బొంబాయి రాష్ట్రానికి దక్షిణంగాగల ఆ ప్రాంతం రాజపుతానాలోని ఢిల్లీ పొరలనూ దక్షిణ భారతంలోని కడప పొరలనూ పోలివున్నది.

భవననిర్మాణానికి పనికివచ్చేరాళ్ళు పలకలు. రోడ్డుకంకర, కాల్సైటు, కంకరరాళ్ళుమన్నువురాయి, డోలమైట్ మొదలయినవని అక్కడ లభించగలవు.

ఆ ప్రాంతంలో లభించే పటిక, రాగి ఖనిజం, ఇనుప ఖనిజం, మేంగనీసు ఖనిజం, అనిజ విషయక ప్రాముఖ్యం కలిగినట్టివి. ఈప్రాంతాన్ని పర్యవేక్షించి భూగర్భంలోనూ, పైనగల పొరలను గురించిన పటాలు తయారు చేయడం 1946-47 లో ప్రారంభమయినది. 1945లో జాగల్ కోటచుట్టుప్రక్కల మన్నువురాతి నిలవలకోసం అన్వేషణ జరిగింది-

ప్రపంచ వాణిజ్యం విస్తరణ

టోక్యోలో జరుగనున్న 15వ 'గాట్' సమావేశానికి భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14

జపాను ప్రభుత్వం ఆహ్వానంపై యీ నెలాఖరు అక్టోబరు 26 మంగళవారంనాడు 21వరకు టోక్యోలో జరుగనున్న అంతర్జాతీయ వాణిజ్యము, వాణిజ్య సరళాల ఒడంబడిక మహాసభలో భారత దేశం తరపునమంత్రిమండలి స్థాయిలో వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుగో పాల్గొనగలరు. మంత్రుల సమావేశం తరువాత జరిగే సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎల్- కె- ఝా నాయకత్వం వహిస్తారు. ఈ సందర్భంలో జరుగనున్న మంత్రుల సమావేశంలో అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చిస్తారు. భారత ప్రతినిధివర్గంలో డాక్టరు బి- ఎస్- గంగూలీ (శ్రీ) జి- ఎల్- బన్సాల్, శ్రీఆర్- కె-శేరక్, శ్రీ ఎస్- నరసింహన్‌గార్లు సభ్యులు

డాక్టరుగా ఉండండి

గృహంలో వుండి, పోస్టల్ ట్యూషన్ ద్వారా గవర్నమెంటు రిజిస్టర్డుకాలేజీనుండి డిప్లొమా సర్టిఫికెటు పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:-

Indian Institute of Homeopathy,
(W-30 Gopalbagh.
AMRITSAR.

విశ్వావసు సం॥ ఆశ్వయుజ శు॥ చతుర్దశి
రా 8-4 ఉ. బా. రా 8-59
ఉ శే వ 7-20 వరకు
(శాలివాహన శకము: 23-7-1881)
1959 అక్టోబర్ 15 గురువారము

స్పర్ధ కూడదు

"ఇంటియందు అందరి యెడల సమానమైన ప్రేమ చూపబడుచుండగ, గ్రామములో పొరుగువానిని ప్రేమించవలసి నప్పుడు విసినిగొట్టుతనము ప్రత్యక్షమగుచున్నది. ఇంటియందు ప్రేమ, సంఘమునందు స్పర్ధ మానవత్వమునకే వ్యతిరేకమైనది. అంతేగాదు, దైవేచ్ఛకుకూడ వ్యతిరేకమైనది".

— వి॥ బా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 అక్టోబర్ 15
గురువారము

బొంబాయి విభజన

కొల్హాపూర్ నగరమున ఒక సభలో ప్రసంగించుచు కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి త్వరలోనే ప్రత్యేక మహారాష్ట్రము యేర్పాటు కాగలదని ప్రకటించియున్నారు. ఈ ప్రకటన మహారాష్ట్రుల యొక్క చిరకాల వాంఛను నెరవేర్చునదిగామున్నది. చండీగడ్‌లో అఖిలభారత కాంగ్రెస్ సంఘము నియమించిన ఉపసంఘము బొంబాయి రాష్ట్రమును విభజించవలెనని సిఫారస్ చేయగలదని ఊహించవచ్చును. కొన్ని నెలలనుండి యీ సమస్య మన దేశ రాజకీయాలలో మిక్కిలి ప్రాధాన్యము వహించుచున్నది. ఈమధ్య భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ గారు చేసిన ప్రకటనలుకూడ ఇందుకు సుముఖముగానున్నవి. అందుచేత రాబోవు ఆర్థిక సంవత్సరములోగా అనగా 1960సంవత్సరము ఏప్రిల్ నెల ఒకటవ తేదీ వరకు బొంబాయిరాష్ట్ర విభజన జరిగి, క్రొత్త రాష్ట్రాలు యేర్పాటు కాగలవని విశ్వసించవచ్చును.

నిజానికి యీ కార్యము చాల కాలము క్రిందనే జరుగవలసియుండెను. మొత్తము దేశములోని అన్ని రాష్ట్రాలను భాషాప్రాతిపదికమీద యేర్పాటు గావించి, ఒక్క బొంబాయిని మాత్రము అందుకు వ్యతిరేకముగా యేర్పాటు చేయుట సక్రమముగా లేకుండెను. ఈ ద్విభాషా రాష్ట్రము యొక్కువ కాలము నిలిచియుండదని అనాడే భావించబడియుండెను. కొంచెమాలస్యముగనైనప్పటికిని యీనాడు తిరిగి యీ విషయమై పునరాలోచన జరిగి, సరియైన నిర్ణయము తీసికొనబడుట ప్రశంసనీయమైన సంగతి.

మహారాష్ట్ర ప్రాంతములోను, గుజరాత్ ప్రాంతములోను ప్రత్యేక రాష్ట్రవాంఛ ప్రజలలో గాఢముగా కలదు. ఈ వాంఛ యీనాటిది కాదు. మన దేశమున భాషారాష్ట్రాల వాదానికి యెంత వయసు కలదో, మహారాష్ట్రమును ప్రత్యేక రాష్ట్రముగా యేర్పాటు చేయవలెనను వాదానికికూడ అంతే వయసు కలదు. గడచిన రెండు సంవత్సరాలలో యీ ప్రత్యేక రాష్ట్రవాంఛ ఉద్యమరూపకముగా ప్రకటితమైనది. మహారాష్ట్రమును ప్రత్యేక రాష్ట్రముగా యేర్పాటుచేయు సందర్భమున రెండు క్లిష్ట సమస్యలను పరిష్కరించవలసి యుండును. మొదటిది ప్రత్యేక విదర్భ రాష్ట్రము యేర్పాటు కావలెనను కోరిక. ఈ కోరిక వెనుక ప్రజా బలము తగినంతగా కలదు. శ్రీ యం యస్. అణే వంటి అగ్రనాయకులు ప్రత్యేక విదర్భ రాష్ట్రమును బలపరచుచున్నారు. రెండవది వాగపూర్ పట్టణ ప్రాధాన్యమునకు సంబంధించిన సమస్య. ఈ రెండు సమస్యలను సంతృప్తికరముగా అన్ని పక్షాలకు ఆమోదయోగ్యముగా పరిష్కరించవలసియుండును. కొన్ని రోజుల క్రింద శ్రీ గోవిందవల్లభపంత్ గారు చేసిన ఒక ప్రకటనలో యీ రెండు సమస్యల ప్రాధాన్యమును అంగీకరించియున్నారు. కావున యీ సమస్యలు అన్ని పక్షాలకు ఆమోదయోగ్యముగా పరిష్కరించుటకు కృషి జరుగగలదని విశ్వసించవచ్చును.

బొంబాయిరాష్ట్ర విభజనతో మన దేశమున భాషారాష్ట్రాల యేర్పాటు సమస్య పూర్తిగా పరిష్కారము కాగలదు. భాషారాష్ట్రాల యేర్పాటు పరిపాలనా సౌలభ్యము కొరకు ఉద్దేశించబడినది. ఈ రాష్ట్రాలు ప్రత్యేక మనస్తత్వాలను పెంచుటకు ఉపయోగపడరాదు. ఎవరు ఏ భాషాప్రాంతానికి చెందినప్పటికిని, అందరి జాతీయత భారత జాతీయతయే; అందరి పౌరసత్వము భారత పౌరసత్వమే. మన దేశములోని వివిధ రాష్ట్రాలు ఒక చెట్టుయొక్క భిన్నమైన శాఖలవంటివి మాత్రమే. కావున భారత జాతీయతకు, దేశ సమైక్యతకు పెట్టని కోటలుగా భాషా రాష్ట్రాలు ముందడుగువేసి అభివృద్ధి పొందవలసి యుండును.

మధ్యప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల వేతనాలు

పరిశీలనకు ఏకసభ్య కమిటి

భోపాల్, అక్టోబర్ 14

ప్రభుత్వోద్యోగుల వేతనపు స్కేళ్లు జాని అనుబంధ అంశాల పరిశీలనకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య వేతన నిర్ణాయక కమిటి ఉద్యోగ సంఘాలు నవంబర్ ఏడవ తేదీలోగా తమ ప్రతిపాదనల అందజేయాలనికోరినది. ఈవేతన నిర్ణాయక కమిటి భోపాల్‌లో తొలి సమావేశాన్ని జరిపినది

అకోలాలో ప్రదర్శనలు

ఆహార ధాన్యాల ధరల తగ్గింపుకయి

అకోలా, అక్టో 14

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇక్కడ కలక్టర్ కార్యాలయం ముందు దాదాపు ఐదు వేలప్రజ ప్రదర్శనల జరిపారు. వీరిలో ఎక్కువభాగం గ్రామములు కలవు-

గ్రామనాయకత్వానికి సరియైన శిక్షణ

విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఇవ్వాలని ప్రధాని నెహ్రూ

తిరుపతి, అక్టో 14

మన దేశములోని విశ్వవిద్యాలయాలు కళాశాలలు గ్రామవాసకత్వానికి అవసరమయిన శిక్షణను ఇవ్వాలని ప్రధాని నెహ్రూ ఇక్కడ సూచనమనేశారు-

విశ్వవిద్యాలయ విద్యార్థులు జీవన రంగంలో ప్రవేశించి తరువాత గ్రామవాసకత్వాన్ని స్వీకరించడానికి సహకార ఉద్యమాన్ని చేపట్టడానికి సంసిద్ధంగా ఉండాలని సహకార ఉద్యమ వ్యాప్తికి ప్రత్యేక శిక్షణ అవసరం కావున కళాశాలలు ఇందాకా చెప్పాల్సివస్తే ఉన్నత పాఠశాలలు బోధనలో ఈ కోర్సును చేర్చాలని ప్రధాని నెహ్రూ సలహాఇచ్చారు-

వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఇంజనీరింగు కళాశాలకు ప్రధాని శంకుస్థాపనను చేశారు- ఈ యూనివర్సిటీ క్రొత్త సైన్సు బ్లాకునుగూడా తెరచారు. తిరుపతి దేవస్థానం వారు నిర్వహించే సంగీత నృత్య కళాశాలకు పారంభోత్సవం చేశారు-

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని ఆంధ్రలో జరిపిన నాలుగు రోజుల పర్యటనలో తమను ప్రత్యేకంగా ఆకర్షించినది గ్రామీణ ప్రాంతాలలో సహకారసంఘాలు ప్రారంభించబడటమని అన్నారు- సహకార సంఘాలే స్వయం పరిపాలనకు ప్రాతిపదికలని అన్నారు. నేడు మనకు సహకార భావం అవసరమని సహకారం వల్లనే అభివృద్ధి సాధ్యమని శ్రీ నెహ్రూ వివరించారు. మతం కులం భాష మొదలగు ఎన్నో పేర్లతో భారతీయులు విడివడ ఉన్నారు- మన సంస్కృతిలో భిన్నతలు కలవు- ఇందులో కొన్ని అవాంఛనీయాలుకాకపోయినా విడివడేతత్వాన్ని మనం రెంతరానీయరాదు ఐక్యంగా సహకార భావంతో మెలగాలి అని కోరారు.

నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:-

"గ్రామాలలో సహకార ఉద్యమం బాగా పొదుగుపోతేనే వ్యవసాయం అభివృద్ధి చెందగలదు. నేడు సైన్సు తీవ్రగతిన అభివృద్ధి చెందుతున్నది. దీని ప్రభావం మానవులపై బాగా పెరుగుతున్నది. కాలగమనాన్నిబట్టి మానవుడు సమాజం మారాలి, లేనిపోతెమనకందిపోగలము పూర్వం ఈ విధంగా జరుగబట్టే మనం కానివత్వానికి గురిఅయివాము.

విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఈ కాలములో ఉజ్జ్వల భవిష్యత్తు కలదు- సైన్సులోను సాంకేతిక విద్యలలోను ఎక్కువ అవకాశిని కనబరచి మనం పరిణతిని సాధించాలి- ప్రకృతి రహస్యాలను కనుగొనాలి- దేశప్రజల ఆర్థికపరిస్థితులు బాగుపరచాలి- ఏ వృత్తిని విద్యార్థులు ఎన్నుకొన్నా అది దేశప్రగతికి తోడ్పడేదయి ఉండాలి"-

మనుష్యులకన్నా అంతువులను పరిశోధనాలను మచ్చిక చేసుకొనడం సులభమని అన్నారు-

3,726 మందికి ఉద్యోగాలు

ఆగస్టునెలలో ఎంప్లాయి మెంటు ఎక్స్చేంజీలద్వారా

న్యూఢిల్లీ, అక్టో 14

ఈ సంవత్సరం ఆగస్టు నెలలో పెడ్యూల్డు తరగతులకు చెందిన 3,396 మందికి ఉద్యోగాలు రావడానికి ఉద్యోగ పాథక శాస్త్రాలయాలు తోడ్పడ్డాయి- ఈ సంఖ్య అంతకు ముందు నెలసంఖ్యకంటె 222 తక్కువ.

పై 3 396 మందిలోనూ 812 మంది కేంద్ర ప్రభుత్వంలోను, 1818 మందికి రాష్ట్ర ప్రభుత్వాలలోను, 416 మందికి ప్రభుత్వ సహాయం గల సంస్థలూ, స్థానిక సంస్థలలోనూ, 350 మందికి యితరుల వద్దనూ ఉద్యోగాలు లభించాయి- ఆగస్టు నెలాఖరుకు 1,58 403 మంది అభ్యర్థుల పేర్లు ఉద్యోగాలకోసం ఎదురు చూచే వారి జాబితాలో వున్నాయి- జూలై ఆఖరుకు ఆసంఖ్య 153486.

పెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులలో 330 మందికి ఆగస్టులో పై కార్యాలయాల ద్వారా ఉద్యోగాలు వచ్చాయి- జూలైలో ఉద్యోగాలు వచ్చినవారిసంఖ్య 450. పై 330 మందిలోనూ 114 మందికి కేంద్ర ప్రభుత్వంలోనూ, 126 మందికి రాష్ట్ర ప్రభుత్వాలలోనూ. 43 మందికి ప్రభుత్వ సహాయంగల సంస్థలు తదితర సంస్థలలోనూ, 47 మంది యితరత్రానూ ఉద్యోగాలు వచ్చాయి- ఆ నెలాఖరుకు ఉద్యోగాల కోసం ఎదురుచూచే వారి జాబితాలో 20334 మంది పేర్లున్నాయి- జూలై నాటి సంఖ్యకంటె యిది 855 తక్కువ-

కేరళలో ఎన్నికల ప్రచారం

ప్రధానినెహ్రూ వెళ్ళరట

మద్రాసు, అక్టో 14

కేరళ అవాంతర ఎన్నికల సందర్భంగా ప్రచారం కొరకు తాను కేరళకు పోవడంలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ విస్తరించారట- మద్రాసు విమానాశ్రయంలో శ్రీమతి అమ్ము స్వామినాథన్ [ఎం-పి-] నెహ్రూతో మాట్లాడి నప్పుడు పరోక్షంగ వెల్లడి యీ విషయం ప్రధానినెవ్వటట్లు ఆమె తెలియజరిచారు-

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘ నూతన ఎన్నికలు

పటమట, అక్టోబర్ 14

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ సమావేశములు పటమటలంక [విజయవాడ]లోని శ్రీ సర్వోత్తమరావు సంఘ కార్యస్థానము [సంఘ కార్యస్థానము]న గత నెల శ్రీ అయ్యంకి వేంకటరమణయ్య అధ్యక్షతన జరిగింది-

తదుపరి జరిగిన సర్వ సభ సమావేశానికి శ్రీ వాగినేని వెంకయ్య [ఎం-ఎల్-ఏ] అధ్యక్షత వహించిరి- నూతన పాలకవర్గము యీ దిగువ వారితో ఎన్నుకోబడినది:-

అధ్యక్షుడు: శ్రీ గాదిచర్ల హరిసర్వోత్తమరావు, ఉపాధ్యక్షులు: శ్రీధర్ వామన్ వాయక్, శ్రీ వాగినేని వెంకయ్య, అయ్యంకి వెంకటరమణయ్య, ఆవ్వాదిలక్ష్మయ్యనాయుడు కట్టూరి మల్లారావు- కార్యదర్శి: పాతూరి నాగభూషణం, కోశాధికారి: వల్లూరి కేశవరావు, సంయుక్త కార్యదర్శి: కోటాటి నారాయణరావు, సహాయ కార్యదర్శులు: రా- మాన్యం నారాయణశాస్త్రి, మహీధర జగన్మోహనరావు, సభ్యులు: [శ్రీకాకుళం] బెడుతురుపల్లి పార్వతీశము; [విశాఖ] అయంకి కామేశ్వరరావు, [పశ్చిమగోదావరి] పెమ్మరాజు జానకిరాజు, రుద్రరాజు నరసింహరాజు, [కృష్ణా]వాగుపల్లి సీతారామయ్య, మల్లెల శ్రీరామమూర్తి, కోమ్మా సీతారామయ్య, అయ్యదేవర బాలత్రిపుర సుందరమ్మ, [గుంటూరు] ఆడుసుమల్లి శ్రీనివాసరావు, మేళ్ళచెర్వు వెంకటేశ్వర్లుజాస్తి వెంకటనరసయ్య, వెలగా వెంకటప్పయ, [చిత్తూరు]మంత్రి శంకరరెడ్డి, పి- యస్- ఆర్- కె- అయ్యగారి శాస్త్రి, [అనంతపురం] బత్తుల వెంకట్రామిరెడ్డి, కె- యస్- [నెల్లూరు], [వల్లగొండ] టి- వి- రాఘవరావు, [ఖమ్మం మెట్టు] రేమిడి చర్ల వెంకట కృష్ణారావు, [వరంగల్లు] శ్యామల ఉప్పలయ్య; [కరీంనగర్] లోయివవల్లి వెంకటరామారావు; వెంగళ హనుమద్దాస్; [నిజామాబాదు] చెలపాని కృష్ణారావు; [హైదరాబాదు] ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, కలవకొంమువెంకట్రామయ్య, సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి, యం- సత్యనారాయణ, కె-హెచ్- రెడ్డిగిరి, కె- పవనకుమార్, మహ్మద్ అబ్దుల్ హై, డి-యల్- ఆనందరావు; [పశ్చిమరాజాదు] ఎం-పి- అనంత బుచ్చన్న, కె- పవన్న గోపాల్ ఒక సంయుక్త కార్యదర్శిని, ఒకసహాయ కార్యదర్శిని మిలిగిన పాలకవర్గ సభ్యులను ఎన్నుకొనుటకు మూడవ పాలకవర్గమువకధికార మియబడెను- ఇట్లు క్రొత్తగా ఎన్నికైన పాలకవర్గసభ్యులు వెంటనే సమావేశమయి కార్యనిర్వహణసమితి నెన్నుకొనిరి:

గాదిచర్ల హరిసర్వోత్తమరావు [అధ్యక్షుడు], శ్రీధర్ వామన్ వాయక్, అయ్యంకి వెంకట రమణయ్య [ఉపాధ్యక్షులు]. పాతూరి నాగభూషణం[కార్యదర్శి], కోటాటి నారాయణరావు [సంయుక్త కార్యదర్శి], వల్లూరు కేశవరావు [కోశాధికారి], కోమ్మా సీతారామయ్య, ఆడుసుమల్లి శ్రీనివాసరావు, మల్లెల శ్రీరామమూర్తి, ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, మహ్మద్ అబ్దుల్ హై, ఎం- పి- అనంత బుచ్చన్న, కె-హెచ్- రెడ్డిగిరి, సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి.

ఢాకా జిల్లాలో కలరావ్యాధి

కలకత్తా, అక్టో 14

ఢాకా జిల్లాలో కలరా అంటువ్యాధివలె వ్యాపించి ఇప్పటి వరకు మూడువందలమందిని కడుపున పెట్టుకొంటనని తెలుస్తున్నది-

దుబ్బాక చేనేత సహకార సంఘం

దశమ వార్షిక మహాసభ

దుబ్బాక, అక్టోబర్ 14

దుబ్బాక చేనేత సహకార సంఘ దశమ వార్షిక మహాసభ కార్యక్రమము యీ క్రింది విధముగా జరిగినది.

ఉదయము 9 గంటలకు జాతీయ పతాకారోహణము శ్రీ శంకరరావు బి- డి ఓ- గారి కరకమలములచే మరియు సహకార పతాకారోహణము శ్రీ శ్రీరాంరాజయ్య [సర్పంచు] గారి పాణిపద్మములచేగావింపబడినది.

పగలు 1 గంటకు శ్రీ శంకరరావు బి- డి- ఓ- గారిచే సభ ప్రారంభించబడినది. ఈ సభకు సంఘార్యక్షులైన శ్రీ కైరంకొండ రాజయ్యగారు అధ్యక్షత వహించారు సభను ప్రారంభిస్తూ శ్రీ బి- డి- ఓ- గారు యిలా ఉపన్యసించారు. ఈచేనేత సహకారసంఘము యిప్పటికి 10 సం॥ నుండి పారిశ్రామికులు ఆదరాభిమానాలను చూరగొంటున్నది పారిశ్రామిక పోరు లంతా ప్రాచీన ఆచారాలను విడిచి నవీన రీతులలో వస్త్రములనుతయారు చేయవలయునన్నారు. నేటి రోజులలో ప్రపంచము పంచశీలపై ఆధారపడియున్న ట్లే, యిట్టి సహకార సంఘాలు పంచ సూత్రాలపైఆధారపడి యున్నవన్నారు.

తరువాత డి-ఆర్- కృష్ణమూర్తిగారు ప్రభుత్వము సంఘములకు, పారిశ్రామికులకు చేయుచున్న సహాయములగురించియు మరియు డి- వెంకటేశ్వర్లు నేటి చేనేత కళానైపుణ్యము గురించి చర్చించారు.

శ్రీ టి- బాలరాజం [కార్యదర్శి] గారు 58-59సం॥ నివేదిక వ్యాపార లాభనష్ట, ఆదాయవ్యయాలు మరియు 59-60 సం॥ పు బడ్జెటును చదివి వివరించి సభామోదము పొందివారు.

ఆ తరువాత యీ దిగువ తీర్మానములు గావింపబడినవి-

1. మన సంఘమునకు ప్రభుత్వము వారు యివ్వగలమనియున్న రిజర్వు బ్యాంక్ అప్పులు రు. 30 వేలు తొందరగా యివ్వవలయునని కోరబడుచున్నది.

2. ప్రభుత్వము మాలు రంగులపై విధించుచున్న సేల్స్‌టాక్సును రద్దు పరచి పారిశ్రామికులకు మాలు, రంగులు చౌకధరలకు లభించే వ్యవస్థ చేయవలయునని కోరబడుచున్నది

3. చేనేతపరిశ్రమ శాశ్వతరక్షణకై ప్రభుత్వము వారు మిల్లులలో మరియు పవర్ లూంలపైన తయారయే గుడ్డలో చీరెలు, ధోవతులు మరియు 36అం. నుండి 66 అంగుళాల వస్త్రాగల గుడ్డలు తయారు కాకుండా తగు ప్రయత్నములు జరిపి చేనేతకే కేటాయించాలని తీర్మానించబడుచున్నది.

4. చేనేత వస్త్ర వాణ్యతను దృష్టియందుంచుకొని ప్రభుత్వంవారు ప్రతి జిల్లాకు ఒక శ్యాలండరింగ్ యంత్రమును స్థాపించవలయునని కోరబడుచున్నది.

5. సహకార శాఖావారి మూలన ప్రచారము యింతవరకు దుబ్బాక గ్రామములోగల యిట్టి చేనేత సహకార సంఘాన్ని వేరువేరుగా రెండు సహకార సంఘములుగా విభజించుటకు అంగీకరించుచూ, ఒక సంఘము దుబ్బాకలో మరియొకటి ధర్మాజిపేట గ్రామములో యుండవలయునని తీర్మానించబడినది.

6 ప్రభుత్వము వారు యిచ్చు రిబేటును రద్దుపరచి సంఘ వ్యవస్థానక ఖర్చులు యివ్వవలయునని కోరబడుచున్నది.

ఎన్నికలు క్రింది విధముగా జరిగినవి:

అధ్యక్షులు: శ్రీ కైరంకొండ రాజయ్యగారు, ఉపాధ్యక్షులు: శ్రీ బట్టు వెంకటాజంగారు, కార్యదర్శి: శ్రీమంతూరి బాలయ్యగారు, కోశాధికారి: శ్రీ వి- మల్లయ్యగారు, సభ్యులు శ్రీ లోడవాయగారు, శ్రీ రాయిని నారాయణగారు, శ్రీ కన్న నర్సయ్యగారు, శ్రీ వగుడాల బలరాంగారు, శ్రీ పామల బాలయ్యగారు, శ్రీ లోడమల్లయ్యగారు, శ్రీ గూడూరి నారాయణగారు-

వరదబాధితులకు స్కాట్లు

గైడ్ల సంస్థ సేకరణలు

హైదరాబాద్, అక్టోబర్ 14

అస్సాం, జమ్ము - కాశ్మీర్ వరద బాధితులకై సహాయ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ భారత స్కాట్లు గైడ్ల శాఖ గణనీయమయినకృషిచేసింది. మొత్తం వసూలైన ధనం రు- 2504 50- మెదక్ జిల్లా అన్ని జిల్లాలకన్న అధికమైన సేకరణచేసింది. [రు- 829 81] హైదరాబాద్ స్కాట్లు - గైడ్లు రు. 341 65 లు సేకరించారు- 466 వస్త్రాలు కూడా సేకరించారు-

ఇవన్నీ భారత రెడ్‌క్రాస్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌శాఖ అధ్యక్షులు శ్రీమతి లలితాసదాశివన్‌కు అందచేయబడ్డాయి-

.....

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

డిసెంబరు 20 నుండి 26 వరకు కుష్ఠు రోగ నిర్మూలన సప్తాహాన్ని జరుపనున్నది-

భిన్నసాంఘిక వ్యవస్థలందు సహజీవనం

నేటి సమస్యగాని, పోరాటంగాని, పోటీగాని ఇదేనని క్రుశ్చేవ్

మాస్కో, అక్టోబర్ 14

"ఈనాటి మూల సమస్య విభిన్న సాంఘిక వ్యవస్థలుగల రాజ్యాల శాంతియుత సహజీవనమే" అని రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ఒక ప్రసంగంలో అన్నట్లు గతరాత్రి ప్రకటించబడింది- శాంతిని పటిష్టపరచడానికి జరగాల్సిన కృషి కొద్ది వ్యవధిలో జరిగేది కాదు అని కూడా మనం గమనించాలని క్రుశ్చేవ్ అన్నాడు.

వైవాలో 10వ వార్షికోత్సవాలకు హాజరై తిరిగివస్తూ నికిటా క్రుశ్చేవ్ అక్టోబరు 10న తేదీన ఒక పట్టణంలో ఇచ్చిన ఉపన్యాసాన్ని టాస్ వార్తా సంస్థ గతరాత్రి విడుదలచేసి ది- ఈ ప్రసంగంలో ఆయన ఆ పట్టణపు కార్మికుల మధ్యలోంచి మాట్లాడుతూ తన అమెరికా పర్యటనను ప్రస్తావించారు. అమెరికా ప్రజలలో అధికసంఖ్యాకులు ఎన్నడూ యుద్ధాన్ని కోరడంలేదు. రష్యాలో అమెరికా ప్రజలు స్నేహపూర్వక సహకారాలనే కోరుతున్నారు అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సమస్యల పరిష్కారప్రయత్నాలలో రష్యా సామ్యవాద వ్యవస్థా సాధనలో విజయం పొందిందన్న విషయం విస్మరించరాదనికూడా క్రుశ్చేవ్ పేర్కొన్నారు. శాంతియుత సహజీవనం ఆదర్శాన్ని పక్కిమంగా పరిగా అర్థంచేసుకోవాలని కూడా ఆయన యీ ప్రసంగంలో కోరాడు. క్రుశ్చేవ్ ఇలా అన్నాడు:

"సహజీవనమంటే రెండు సాంఘిక వ్యవస్థలమధ్య పోరాటమన్న మాటే. అంటే యీ పోరాటానికి యుద్ధమని అర్థంకాదు- ఒకరి అంతరంగిక వ్యవహారాలలో ఒకరు జోక్యం కల్పించుకోకపోవడం ముఖ్యాంశం. రెండు రకాల సాంఘిక వ్యవస్థల మధ్య ఆర్థిక రాజకీయ ఆదర్శ రంగాలలో పోరాటం ఉన్నదేగాని సైనిక రంగంలో మాత్రం కాదుఅని క్రుశ్చేవ్ తెలిపాడు.

విభిన్న సాంఘిక వ్యవస్థల్లో పోటీ శాంతియుత రంగంలో వేయని క్రుశ్చేవ్ వెల్లడించాడు- ఈ పోటీలో విజయం పొందడానికి రష్యా సప్తవర్ష ప్రణాళిక విజయవంతంగా అమలు జరపాలని కోరుతున్నాను అని క్రుశ్చేవ్ అన్నాడు- ప్రస్తుతమున్న యుద్ధ వాతావరణానికి కారణమైన మంచుగడ్డను కరిగించి రాజ్యాల మధ్య సత్సంబంధాలకయి ఇంకా యెంతోకృషి జరగాలని క్రుశ్చేవ్ అన్నాడు-

జనరల్ అసెంబ్లీలో టిబెట్ తీర్మానం

ఐర్లెండ్, మలయాలచే ప్రతిపాదన

లక్ష్యరాజ్య సమితి, అక్టో 13

టిబెటు ప్రజల మానవ హక్కుల్ని కాపాడి వారి మత, సాంస్కృతిక జీవనానికి రక్షణ కల్పించాలని కోరుతూ ఐర్లెండ్, మలయాలు నేడు లక్ష్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి-

82 దేశాలకు సభ్యత్వంగల యీ జనరల్ అసెంబ్లీ టిబెట్ సమస్యను రాబోవు వారాల అనంతరం ఎజండాలో చేర్చినది.

చైనాకు సమితిలో ప్రాతినిధ్యం లేనందున యీ తీర్మానం వలన ఎట్టి ప్రయోజనమూ ఉండదనీ, భారతదేశం చర్చలో పాల్గొనదనీ, శ్రీ వి- కె కృష్ణమీనన్ ప్రకటించడం పాఠకులకు విదితమే.

.....

ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గం విమర్శ

బొంబాయి, అక్టోబర్ 18: భారత ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడిక్కడ ఐదురోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ టిబెటుసమస్యను ఎజండాలో చేర్చినందే విషయమై సమితిలో జరిగిన చర్చలో భారతదేశం పాల్గొనక పోవడాన్ని విమర్శిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించినది- చర్చలో పాల్గొనకపోవడం భారత వైఖరిపట్టం కానేరదని ఆ తీర్మానంలో పేర్కొనబడింది-

గుంటూరు మున్సిపాల్టీ

వైస్ చైర్మన్ భార్జీ స్వీకరణ

[స్వ- వి]

గుంటూరు, అక్టో 14

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైయిర్మన్ శ్రీ కె- వాగయ్య చైయిర్మన్ దగ్గరనుంచి భార్జీని స్వీకరించారు- సెప్టెంబరు 17వతేదీన చైయిర్మన్ శ్రీనడింపల్లి నరసింహారావుపై అవిశ్వాస తీర్మానం వెగ్గటం విషయం పాఠకులకు తెలిసిన సంగతే.

నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, అక్టో 14

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్యటన ముగించుకొని గతరాత్రి యిక్కడికి చేరిన భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ ఉదయం విమానంలో ఢిల్లీకి వెళ్ళారు- న్యూఢిల్లీ నుండి ప్రధానికొన్ని అర్జంటు అధికార పత్రాలు తీసుకొని ఎచ్చిన విమానం ఆరగంట ఆలస్యంగా వచ్చినందున ఢిల్లీకి నెహ్రూ విమానంకూడా ఆలస్యమైంది- మీనంబాకం విమానాశ్రయంలో నెహ్రూ విమానం 8-30 కు బయలుదేరింది-

ప్రధాని శ్రీ నెహ్రూ మద్రాసు నుండి ఉదయం బయలుదేరి శుక్రవారానికి న్యూఢిల్లీ చేరుకున్నట్లువార్త తేరింది.

ఐక్

పరిసరాలు - పరికరాలు



మీరు వ్యవసాయదారుడే కావచ్చు. లేదా వడ్రంగి లేదా విన్న వ్యాపారి కావచ్చు. మీ వృత్తికి తగిన పరికరాలు మీకు కావాలి. అవి పాతైపోయినప్పుడు వాటికి బదులుగా కొత్తపరికరాలు కావలసివచ్చును. అందుకు మీరు ఖర్చుపెట్టవలసి వుంటుంది.

అయితే మీరు ముసలివారై పని చేయలేని స్థితిలో వున్నప్పుడుగాని లేదా మీ కుటుంబం మిమ్మల్ని కోల్పోయినప్పుడు గాని కుటుంబ పోషణకు తగిన ఆదాయం వచ్చుటకు ఏమి ఆలోచించారు?

వృద్ధాప్యంలో సుఖజీవనమునకు గాని కుటుంబ సంరక్షణకు గాని ఆదాయమును సమకూర్చుటకు జీవిత భీమాయే ఏకైక మార్గం.

మీ అవసరములకు తగిన భీమా పథకముల వివరములకొరకు నేడే జీవిత భీమా ఏజెంటు నడగండి.

జీవిత భీమా

— మీరు భీమా చేసిననాడే - మీకు రక్షణకలుగుతుంది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు సమోదైన ప. వ. శాఖ కంట్రాక్టర్లనుంచీ, ప్రసిద్ధ సంస్థలనుంచీ సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి:-

పని పేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు స్వభావం	టెండరుతోపాటు ఇవ్వవలసిన బయానా ధనం- ఇది చలాను రూపంలో మాత్రమే వుండవలెను.	టెండరు పత్రాల ఖరీదు	పనిపూర్తి చేయవలసిన గడువు
హైదరాబాదు నెరం ఇనిస్టిట్యూటు విస్తరణకు భవనాల నిర్మాణం 1959-60 1. ప్రస్తుత ప్రయోగశాలకు విస్తరణలు, 2. పశువులపెడ్డు, 3. సూపరింటెండెంట్లఇండ్లు, 4. అసిస్టెంటు సూపరింటెండెంట్ల ఇండ్లు, 5. అసిస్టెంటు సర్జనుల ఇండ్లు, 6 వార్డుల తరగతి ఇండ్లు	(1,43,630)	కె- 2 (పీస్ వర్క్)	3590	రు. 12 లు	8 నెలలు

1. టెండర్లు 1959 నవంబరు 6వ తేదీ సా. 3-30 గం-ల వరకు స్వీకరింపబడి అదే రోజు సాయంత్రం 4 గం. లకు తెరవబడతాయి-
2. రేట్ల పట్టిక, స్పెసిఫికేషనులు మొదలగు వాటితోసహా టెండరు ఫారములు 26-10-1959 తేదీ నుంచి 4-11-1959 తేదీ (రెండు రోజులు కలుపుకొని వరకు పనిరోజులలో ఆఫీసు వేళలలోపైన 5వ కాలంలో తెలుపబడిన ఖరీదుకు విక్రయింపబడతాయి. ఈ సొమ్ము ఏ పరిస్థితిలోనూ వాపసు చేయబడదు.
3. తమ ఆదాయపు పన్ను, అమ్మకంపన్ను క్లియరెన్స్ సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండర్లు పంపుటకు అర్హులు-
4. ప్లెయిన్, రీ ఇన్ ఫోర్స్‌మెంటు కాంక్రీటు విషయంలో ఎం-డి-ఎస్-ఎస్; ఇండియన్ స్టాండర్డు కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని జరగవలెను-
5. టెండర్లు పంపు సంస్థలు లోగడ అవి పూర్తిచేసిన పనుల జాబితాను ఇవ్వవలెను.

(సం) టి- వీర్నాథ్‌రావ్

సూపరింటెండింగ్, ఇంజనీరు ప. వ. శాఖ- హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్-ద

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్ల ప్రసిద్ధిగలిగిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-0 గంటల వరకు హైదరాబాద్ ప్రధాన కార్యస్థానంగాగల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరవబడును. టెండరుదార్ల అధికారప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

వ.నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	పనిపూర్తిచేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1.	మెదకు జిల్లాలో నారాయణఖేడు- సంగారెడ్డి (భాగము) రోడ్డు నిర్మాణము.	పూర్తి కంట్రాక్టు	రూ॥ 8,199/-	రూ॥ 8,199/-	ఒక సంవత్సరము	రూ॥ 25.50	2-11-1959	20-10-1959 నుండి 29-10-59 వరకు
2.	నిజామాబాదు జిల్లాలో తక్కడపల్లి జూకాలు రోడ్డు నిర్మాణము.	పూర్తి కంట్రాక్టు	రూ॥ 8,155/-	రూ॥ 8,155/-	ఒక సంవత్సరము	రూ॥ 25-50	,,	,,

ప్లానులు, స్పెసిఫికేషన్లతోసహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికార కార్యాలయము నుండి అమ్మకమువన్నుతోసహా రొక్కంగా చెల్లించి పైన వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం 10-00 గంటలనుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

సం॥ మహమ్మద్ ఉస్మాన్,

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్, హైదరాబాదు.

భువనగిరి తాలూకా మండల కాంగ్రెస్ కమిటీలు

భువనగిరి, అక్టో 14

భువనగిరి తాలూకాలోని వివిధ మండల కాంగ్రెస్ కమిటీల కార్యవర్గ ఎన్నికలు జరిగి ఈ దిగువవారు ఎన్నికయినారు:

ఆలేరు: అధ్యక్షుడు మిర్యాల దుర్వాసులు, ఉపాధ్యక్షుడు కట్టెకొమ్మల కిష్టారెడ్డి, ప్ర. కార్యదర్శి కట్టెకొమ్మల యాఖూబురెడ్డి, కోశాధిపతి గూడూరు యాదగిరి-సభ్యులు పి-పున్నారెడ్డివద్ల రాములు.

మూటకూడూరు: అధ్యక్షుడు వైనర్సిరెడ్డి, కార్యదర్శివీరయ్య, సభ్యులు బి. యెల్లయ్య,రామదాసు. రాంరెడ్డి.

అనాజిపురం: అధ్యక్షుడు పి మల్లారెడ్డి, కార్యదర్శి పి. నారాయణరెడ్డి, సభ్యులు ఆర్- దేవిరెడ్డి, సోమిరెడ్డి ఎం. మల్లెమ్మ

జూలూరు: అధ్యక్షుడు పోచంపల్లి కిషన్ రావు, ఉపాధ్యక్షుడు గడ్డంపాయిలు,కార్యదర్శి మీసాలబిక్షయ్య కోశాధిపతి యెల్లంకి రామచంద్రారెడ్డి, సభ్యులు సర్దారు మియ్య, శివ్వయ్య.

జలాల్‌పురం: అధ్యక్షుడు రామకిష్టారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్యామలచిన అంజయ్య, ప్ర. కార్యదర్శి శంకర్ రావు, కోశాధిపతి కె. రామ్‌రెడ్డి, సభ్యులు ఎస్. కూచిరెడ్డి. ఎం. అంజిరెడ్డి, సింగిరెడ్డి వెంటారెడ్డి.

తుర్కపల్లి: అధ్యక్షుడు జి.నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్. ధర్మయ్య, కార్యదర్శి పాముల సంజీవయ్య, సభ్యులు టి- సత్తయ్య, ఎస్- వీరమల్లయ్య పి. రామ్‌రావు, బి- భగువాన్-

యాదగిరిపల్లె: అధ్యక్షుడు పి-వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు పి-జనార్దన్ రెడ్డి, కార్యదర్శి బి-రామనందారెడ్డి, కోశాధిపతి జి- యాదగిరిరెడ్డి- సభ్యులు జిన్న సత్యనారాయణరెడ్డి. రాచి నారసింహారెడ్డి. బొల్లేపల్లి రామ్‌రెడ్డి, వేముల లక్ష్మినర్సయ్య.

రామచేట: అధ్యక్షుడు ఆర్-భద్రారెడ్డి ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సింగ్, కార్యదర్శి మేరె రాములు. కోశాధిపతి డి-వెంకటేశ్వర్లు. సభ్యులు జనార్దన్ రెడ్డి, దేశాయిరెడ్డి యన్- అంజయ్య,కృష్ణమూర్తి-

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్యాణసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఫోన్ నం. 4412

హైదరాబాద్, అక్టో 14

పల్లా పళ్ళకూటి: 150 శేర్లు

దొడ్డు బియ్యం	62-0-0	65-0-0
వెంబర్లు కొ॥	68-0-0	66-0-0
పాలబర్లు పా॥	72-0-0	75-0-0
కొత్తపాంబార్లు	71-0-0	74 0-0
పూలకలు	40-0-0	52-0-0
వరంగల్ పాం॥ పా॥	74-0-0	79-8-0
కందులు పెద్దవికొ॥	60-0-0	64-0-0
కందులు చిన్నవికొ॥	50-0-0	54-0-0
మినుములు	52-0-0	55-8-0
పెసలు	46-0-0	43-8-0
శెనగలు	67-0-0	85-0-0
పెసళ్ళు కొ॥	55-0-0	56-0-0
తెల్ల జొన్నలు	52-0-0	54-0-0
పచ్చ జొన్నలు	41-0-0	42-0-0
మిరపకాయలు	280-0-0	300-0-0
పసుపు		
ఉల్లిగడ్డ కొ॥	20-0-0	80-0-0
చింతపండు కొ॥	140-0-0	18 -0-0
నల్ల పులవలు		
తెల్ల నువ్వులు	98-0-0	104-0-0
లోధన్ చక్కెర	[సంచిలో]	
పెద్ద కందిపప్పు	85-0-0	90-0-0
చిన్న కందిపప్పు	75-0-0	82-0-0
సెనగ పప్పు	56-0-0	58-8-0
పెసరపప్పు	70-0-0	74-0-0
మినుపపప్పు	73-0-0	74-0-0
ఆముదాలు		
బంకపిండి	59-0-0	60-0-0

గ్రామ వార్తలు

ఇంక్రియాలలో 5 వ తరగతికి ప్రారంభోత్సవం

భువనగిరి, అక్టో 14

భువనగిరి పరిషత్ సమితి బ్లాక్ పరిధిలో ఇంక్రియాల గ్రామములో ఈ రోజు ఉదయము 11 గంటలకు శ్రీ వెంకటపాపిరెడ్డిగారు పంచాయతీ సమితి అధ్యక్షులు పాఠశాలయందు 5 వ తరగతి ప్రారంభోత్సవము జరిపినారు. శ్రీకృష్ణమూర్తిగారు స్థానిక బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు వారివెంట గ్రామాన్ని దర్శించారు. ఈ సందర్భమున వారు ప్రణాళికా కార్యక్రమములను గ్రామస్థులకు సవిస్తరంగా తెలియపరచి ప్రణాళికల అమలుపరుచుటలో ప్రజాసహకారము అత్యవసరమని విశదపరిచారు ప్రతి గ్రామ పంచాయతి తమ గ్రామానికి ఒక ప్రణాళిక తయారు చేయవలసిందని పరి సూత్రములు ప్రణాళికను సూచించారు. అధికార కేంద్రీకరణ సిద్ధాంతము అమలులోనికి వచ్చి అధికారులు ప్రజాదత్తముచేయబడుట వలన ప్రజల బాధ్యతలు ఇంకెంతగా పెరిగినవో విశదపర్చారు. ఈ ప్రజాస్వామ్య యుగంలో అధికారాలంటే బాధ్యతలనుయు వారిపై పెట్టబడిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ప్రణాళికలమతు చ. తప్పకుండ అమలుపరచుకొన్నట్లయితే దేశము చాలముందుకు పోగలదని చెప్పారు.

నారాయణపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము

మహబూబ్‌నగర్, అక్టో 14

నారాయణపేట ఉన్ని పారిశ్రామిక సంఘ త్రైమాసిక మహాసభ శ్రీ కె. బుడ్డప్పగారి అధ్యక్షతన జరిగినది- సభకు చాలామంది సభ్యులు మరియు పలువురు ప్రముఖులు హాజరైరి- ప్రత్యేక ఆహ్వానితుల్లో ముఖ్యంగా శ్రీయుతులు దర్గ సాండు రంగం దుర్గయ్యగారు ఉ. పా. కేంద్ర సహకార సంఘం ఉపాధ్యక్షులు హైదరాబాదు, యన్- నర్సప్పగారు కార్యదర్శి డిటో సంఘం యం- లక్ష్మయ్యగారు ఉన్ని నిపుణులు డిటో సంఘం, శ్రీరాంచంద్రరావు కల్యాణి నారాయణపేట పురపాలక సంఘ అధ్యక్షులు మరియు శ్రీ పాటుకూరి రామమల్లయ్యగారు జిల్లా కుర్వకుల సంఘ అధ్యక్షులు మొదలగువారు పరిశ్రమ అభివృద్ధిని గురించి సంఘ భావిశ్రేయస్సునుగురించి ప్రసంగించిరి- అంతకు పూర్వము ఉదయము 8 గం॥ లకు జాతీయ మరియు సహకార పతాకముల ఆవిష్కరణ జరిగెను- తదుపరి గత సంవత్సర కార్యకలాపముల నివేదిక మరియు ఆదాయ వ్యయముల పట్టిక సభ్యులకు చదివి వినిపించబడి ఆమోదింపబడెను-

నూతన సంవత్సరమునకు ఈదిగువ కార్యవర్గం ఏకగ్రీవముగా ఎన్నుకోబడినది

లింగప్ప పటేల్ అధ్యక్షులు, కె-బుడ్డప్ప ఉపాధ్యక్షులు, కె-శివలింగప్ప కార్యదర్శి, యల్లప్ప ఉట్కూరు కోశాధిపతి, సభ్యులు:- పి- రామమల్లయ్య, శాళప్ప, నాగప్పకొల్లూరు, సాయిబణ్ణ జాజాపురం,డోలుపాయన్న లక్ష్మీపురం, సింగారం బుగ్గప్ప, నిల్గుర్తి ఆశప్ప-

ఉన్ని పారిశ్రామిక సహకార సంఘము

గుండాంపల్లి, అక్టో 14

తంగడపల్లి గ్రామమందు మునుకు రాములెడ్డిగారి యింటి ఆవరణయందు శ్రీ బండ మల్లయ్యగారి అధ్యక్షతన ఉన్ని పారిశ్రామిక సహకారసంఘసభ జరుపబడినది- ఈ సమావేశమునకు 303 మందిసంఘసభ్యులు హాజరైరి- సమావేశములో శ్రీ యం లక్ష్మయ్యగారు, బి. శాయిరెడ్డిగారు, శ్రీ మునుకు రాములెడ్డిగారు కోఆపరేటివ్ యిన్‌స్పెక్టర్ చౌటుప్పల్ గారు, అనుముల వీరయ్యగారు ఉపన్యసిస్తూ కొత్తరకపు పనిముట్లను వాడి ఆధునిక పద్ధతిలో కంబళ్ళు, బ్లాంకెట్లు, మఫ్‌లర్లు మొదలగునవి నేయవలెనని ఉన్ని కార్మికులు తమ పిల్లలకు విద్యలు గరపించవలెనని సంఘ పటిష్టతకొరకు ఐక్యంగా వ్యవహరించాలని ఉద్బోధించిరి. గొర్రెల జీవనోపాధికి ఆయా గ్రామములలో 10 శాతము యకరములు పచ్చిక బైళ్ళనొసంగుటకు ప్రభుత్వమును కోరవలెనని వీరు ఉద్బోధించిరి. శ్రీ జి- వెంకటయ్య అకౌంటెంటుగారు 1958-59 సంవత్సరపు నివేదికను చదివి 1959-60 సంవత్సర బడ్జెటును ప్రతిపాదించగా శ్రీ డి-వీరయ్యగారు బలపరిచిరి- దీని తదుపరి నూతన కార్యవర్గ ఎన్నికలు జరుపబడి అధ్యక్షుడుగా శ్రీ బండ మల్లయ్యగారు ఉపాధ్యక్షుడుగా కంకల ఐక్కయ్యగారు కోశాధిపతిగా శెట్టివీరయ్యగారు కార్యదర్శిగా శ్రీ జి- వెంకటయ్యగారు మరి కొంతమంది కార్యవర్గ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి- పరిశ్రమమునకు సమావేశమునకు విచ్చేసిన అతిథులకు సభ్యులకు శ్రీ జి- వెంకటయ్య, యం- ఎల్లయ్యగారు కృతజ్ఞతలు తెలియపరిచిరి

చేర్యాల చేనేత సహకారసంఘం

వరంగల్, అక్టో 14

చేర్యాల చేనేత సహకార సంఘ ఎన్నికలు జరిగినవి- పగలు మూడు గంటలకు సభకు సంఘాధ్యక్షులు శ్రీ కొక్కుల పోచయ్యగారు అధ్యక్షత వహించిరి దీనికి సుమారు 400 సభ్యులు హాజరయిరి- మహాసభ శ్రీ ఎన్- యతిరాజరావు గారు వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుల వారిచే ప్రారంభింపబడినది మహాసభలో ప్రారంభకులు మరియు కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టరుగారు చేనేతపరిశ్రమ అభివృద్ధిగమ్యాల గురించి ఉపన్యసించిరి.

ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం యిది:

అధ్యక్షులు: కొక్కుల పోచయ్యగారు, ఉపాధ్యక్షులు సుంచు సత్తయ్యగారు, కారదర్శి కూరపాటి నర్సయ్యగారు కోశాధిపతికొంగరిగోపయ్యగారు

సభ్యులు: చిరుముల్ల లక్ష్మయ్య నాగపురంగారు, చిరుముల్ల జగన్నాథం లింగాపురం గారు, కొంక వెంకట్రామయ్య ఆకునూరు గారు, చిప్ప వారాయణ అయిలాపురం గారు, మందల నారాయణ దూలుమిట్ట గారు, యేళ్ల శంకరయ్య ఆకునూరు గారు, కుంచారపు రామయ్య గుర్జకుంట గారు.

నిర్మల్ చేనేత సహకార సంఘ 10 వ వార్షికోత్సవము

నిర్మల్, అక్టో 14

పైసంఘ వదవ వార్షిక మహాసభ ఈమధ్య జరుపబడెను. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో ఒకబహిరంగసభ శ్రీ ఎ. రాజేశ్వరరెడ్డి పురపాలక సంఘాధ్యక్షుని అధ్యక్షతన జరిగినది. తదనంతరము శ్రీ ఆడెపు చిన్నమల్లయ్య చేనేతసహకార సంఘాధ్యక్షుల అధ్వర్యన సభా కార్యక్రమము నిర్వహింపబడెను-

ఎన్నుకోబడిన నూతన కార్యవర్గంఇది ఆడెపు చిన్న మల్లయ గారు అధ్యక్షులు న.ర్సాపూర్. సగ్గం రాజన్న గారు ఉపాధ్యక్షులు వీరవెల్లి, మ్యాక గంగారాంగారు కార్యదర్శినిర్మల్ జలుదచిన్నలింగంగారుకోశాధికారినిర్మల్.

సభ్యులు: మద్దెర్ల పెద్దన్న గారు నిర్మల్, పర్కిచండ్ల నర్సింలు గారు నర్సాపూర్, జక్కని గంగారాంగారు కుంటాల. మద్దెర్ల గజ్జెరామ్ గారు కుంటాల, సగ్గం సాంబయ్య గారు వీరవెల్లి, శక్కరి కిష్టయ్యగారు బొంతల ఉడత రాములుగారు బొంతల-

భువనగిరి టాకీస్ వ్యవసాయశాఖ కార్యదర్శిగారికి వీడ్కోలు

భువనగిరి అక్టోబరు 14

శా॥ సహకార సంఘ వ్యవసాయ శాఖ కార్యాలయము గుమస్తాలు ఈ మధ్యమాజీ కార్యదర్శి శ్రీ యస్. చెన్నయ్యగారికి వీడ్కోలు విందు ఏర్పాటు చేసి నూతన కార్యదర్శి శ్రీ రంగవీరయ్యగారికి స్వాగతము ఇచ్చిరి. మాజీ కార్యదర్శిగారు ఆఫీసు గుమస్తాలపైన చూపిన అభిమాన ప్రేమాభావములను మరియు సహకార సంఘములో పట్టుదలతో పనిచేసి రూ- 75,000 లు లాభము చేకూర్చి మరియు పనిచేసే గుమస్తాలు నివసించే గృహములకొరకు సహకార పద్ధతిపై గృహనిర్మాణము చేసినందులకు వారికి కృతజ్ఞతలు తెలుపబడినవి. శ్రీ రంగవీరయ్యగారు గృహసమస్యను పూర్తిగా నెరవేర్చి గృహములు లేవను కొరత దీర్చగలరని విశ్వసించుచు కార్యాలయము గుమస్తాల పక్షాన వారికి అభినందనలు తెలుపబడెను.

పిడుగుపాటుకు యిద్దరు మృతి

కృష్ణాపురం, అక్టో 14

ఈమధ్య పిడుగుపాటుకు ఇద్దరుమరణించారు- కృష్ణాపురం శా॥ బాస్వాడలో కట్టెలకొరకు గట్టుకుపోయినవారి కోసంఎదురుపోవుచుండగాకృష్ణాపురం చెర్వుకట్టమీద వర్షము రావడం చేత చింతచెట్టు మొదట కూర్చుండిరి- పిడుగుపడుటచే గూళ్ల శివయ్య, గూళ్ల మొండిలచ్చిగా అనే వ్యక్తులు మరణించారు-

3 వ దిగ్విజయ వారము

బహదూర్ బహదూర్ వారి

* టిప్పు సుల్తాన్ *

ప్యాలెస్ - హైదరాబాద్

ఆటలు: 6-30, 9-30.

16-10-59 నుంచి

క్రిష్ణా - హైదరాబాద్. జియా - మల్లేపల్లి.

లక్ష్మి - వరంగల్

(Trupix) — వాసా పిక్చర్స్ రిలీజ్ —

నేటి రాత్రి నేటి రాత్రి

ముత్యాల ఆంధ్రుల ఉత్తమ జానపద చిత్రము.

అందరి ప్రశంసలందుకొన్న చిత్రం

శ్రీ వెంకటరమణ ఫిలిమ్స్

బాలనాగమ్మ

(తెలుగు)



దర్శకత్వం: వేదాంతంరాఘవయ్య.

కా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్ ఆర్.

దీపక్ మహల్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

ఆటలు: 6-00, మరియు 9-30 గం॥

[Nima] —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

7 వ వారము.

చందమామ ఫిలిమ్స్ వారి

సిపాయి కూతురు

కా:- జమున, సూర్యకాంతం, నాగయ్య, గుమ్మడి, రాజశ్రీ, బాలకృష్ణ, సత్యనారాయణ, రమణారెడ్డి.

రీగల్ టాకీస్

హైద్రాబాద్.

—(పూర్ణా విడుదల)

నేటి రాత్రి నేటి రాత్రి

గురుదత్ ఫిలిమ్స్ సమర్పించు

కాగజ్ - కె - ఫూల్

కా॥ వహీదారెహమాన్, గురుదత్, లేలివాత్, జానీవాకర్.

అశోక్ మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

అక్టోబరు 18 తేదీ వరకు 2 థియేటర్లలోను ప్రతిరోజు 3 ఆటలు.

3-30, 6-30, 9-30 గం॥

(Trupix) శ్రీ శక్తి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!

పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన

[గేవాకలర్ తెలుగు చిత్రం]

కమల్ అజంతా

హైద్రాబాద్ సికింద్రాబాద్

హామా - వరంగల్.

(Trupix) శ్రీ పద్మి కాల్పొరేషన్ రిలీజ్

హోటళ్లు, రెస్టారెంట్లు, కేంటీనులలో

టీ సర్వీసుకు రెండు 'క్లియర్‌టోన్' తయారులు!

Klearton

'క్లియర్‌టోన్' వాటర్ బాయిలర్ టీ లేక కాఫీ తయారు చేయుటకు నీళ్లను మరిగిస్తుంది; 'క్లియర్‌టోన్' థెర్మల్ జార్ పానీయములను కల్తులు, మానె లేక విద్యుచ్ఛక్తి అవసరము లేకుండా చాల గంటల సేపు వేడిగా లేక చల్లగా ఉండేలా ఉంచుతుంది.

'క్లియర్‌టోన్' ఎలెక్ట్రిక్ వాటర్ బాయిలర్: దీని పరిమాణము 3 గాలనులు మరియు 3½ గాలనులు. పని కరెంటు మీద పని చేస్తుంది; కరెంటు అయ్యిన తక్కువ.

'క్లియర్‌టోన్' థెర్మల్ జార్: 4 సైజులలో 1 గాలను (50 కప్పులు) నుండి 5 గాలనులు (150 కప్పులు) వరకు అమ్మబడును.

'క్లియర్‌టోన్' తయారులలో కొన్ని:

ఇంట్లో వాడుకొనే విద్యుత్ ఉపకరణములు, వంటకు వాడే పాత్రలు, వంటల్లు మరియు కేంటీను పరికరములు, లాంపులు, ఫ్లోరెసెంటు ట్యూబులు మరియు ఉపకరణములు, స్టవ్ లైట్లు మరియు ఉపకరణములు, లౌడ్‌స్పీకరు సిస్టములు, రేడియో భాగములు మరియు ఉపకరణములు, స్టీలు మడత కుర్చీలు, మరియు మేజా బల్లలు, విద్యుత్ గడియారములు

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఒపెరాహౌస్, బొంబాయి-4. 8 మదన్ వీధి, కలకత్తా-13. ఫ్రేజర్ రోడ్, పాట్నా, 1/17, మౌంట్ రోడ్, మద్రాసు. 86/79, సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, కాచిగూడ. జగ్‌థియాన్ కాలనీ, చాందినీచౌక్, ఢిల్లీ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

6 వ సంయుక్త వారము

రాజ్ కమల్స్

నిగ్రహం

దర్శకత్వం: శాంతారామ్
సంగీతం: సి. రామచంద్ర.

ప్రభాత్
హైదరాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

ప్యారడైజ్
సికింద్రాబాద్.
ఆటలు: 6-15, 9-30 గం॥

[Nima]

ఈ నెలాఖరుకు లావోస్ పరిస్థితిపై నివేదిక

పని ముగించుకొని న్యూయార్క్‌కు సమితి ఉపసంఘం ప్రయాణం

వియంటైన్, అక్టోబర్ 13

లావోస్‌లో పోరాటాన్ని గురించిన నిజానిజాలను సేకరిస్తూ గతమాసమురోజులుగా లావోస్‌లో పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి ఉపసంఘం ఈవేళ వియంటైన్ నుండి న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళింది- సేకరించిన సమాచారం ఆధారంగా ఇక యీ ఉపసంఘం నివేదిక తయారుచేస్తుంది- ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు ప్రభుత్వము లావోస్ విప్లవ కారులకు సహాయం చేస్తున్నట్లు లావోస్ ప్రభుత్వము ఆరోపిస్తున్న విషయంపై యీ ఉపసంఘం విచారణలు జరిపింది.

ఈవేళ విమానాశ్రయంలో విలేఖరులు కలియగా తమ ఉపసంఘ కృషినిగురించి వివరించడానికి దాని అధ్యక్షుడు మిస్టర్ పిబుసావా (జపాన్) నిరాకరించాడు ఉపసంఘ సభ్యులు కొందరు తమ నివేదిక మరో ఐదు దినాలలో తయారు కాగలదని పేర్కొన్నారు- తరువాత ఉపసంఘ సభ్యులు భద్రతామండలి సభ్యులతో ప్రత్యేక సమావేశం జరుపవచ్చునట.

ఈ నెలాఖరులోగా నివేదిక భద్రతా మండలికి సమర్పించబడవచ్చునని తెలుస్తున్నది.

మునుగోడు-చే.స.సంఘ దశమవార్షిక మహాసభ

నల్లగొండ, అక్టోబర్ 14

మునుగోడు శివాలయ ఆవరణలో శ్రీ మిర్యాల వీరయ్య [సంఘాధ్యక్షులు]గారి అధ్యక్షతన పై మహాసభ జరుపబడెను.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (డిప్యూటి స్పీకర్) హై. కేం. చే. స. సంఘాధ్యక్షులు మహాసభను ప్రారంభించుచు వారు ప్రజల నుద్దేశించి తమ తమ పేర్పులను 30 రూపాయలనుండి సుమారు 50 రూపాయలవరకయినా పెంచుట ప్రజల క్షేమమునకై మరియు సంఘశ్రేయస్సునకై లాభదాయకము- సంఘము క్రిందనున్న సుమారు [850] మగ్గాలను ఉత్పత్తిక్రింద తీసుకరావలసినచో మగ్గమునకు కనీసం 500 రూపాయల చొప్పున అంచనా వేసిన 4 లక్షల 25 వేల రూపాయలు కావలసి యుండును. కాని యీసంఘములో నున్న మొత్తము డబ్బు 1 లక్ష 20 వేలు మాత్రం ఎందుకు సరిపడదనవచ్చును. ఏకార్డి మగ్గాలకుమాత్రం పని కల్పించుట తప్ప ఎక్కువసంఖ్యలో మగ్గాలను ఉత్పత్తి క్రిందకు తీసుకోవాలన్న కష్టతరముగా నుండును. యిప్పుడిచ్చిన గౌర్నమెంటు అప్పు ప్రొడక్షన్ కుచాలినంతగా సరిపడడములేదు కాబట్టి యింకా ఎక్కువఅప్పుగురించి ప్రభుత్వముతో కృషి చేయవలయునని స్టేట్ డిపాజిట్ క్రింద ఒక్కొక్క పారిశ్రామికునికి దాదాపు [300] రూపాయలయినా లభించునట్లు యత్నించగలరని శ్రీ వారు హామీ ఇచ్చారు. ప్రజల క్షేమమునకే 25శాతం క్షేమనిధి బ్యాంక్‌లో జమ చేయుట అత్యవసరమని, అది పారిశ్రామికుల భవిష్యత్ జీవితమునకు ఎంత యోదోపాదకారియని ప్రసంగించిరి. ప్రభుత్వం మన చేనేతసంఘాలకు ఫెడల్ లూమ్స్ సహాయంగా సప్లయి చేయుచున్నారు. యీ ఫెడల్ లూముపైన 16 గజాలగుడ్డ ఉత్పత్తి చేయవచ్చును. అనగా ఒకమానవుడు నెలకుసుమారు 120రూపాయలుసంపాదించవచ్చును. దినివలన తక్కువ ప్రైంలో ఎక్కువ ఉత్పత్తి చేయవచ్చును. అవాదిగానున్న విసురు మగ్గము పద్ధతి పొత్తిగాపోయినది. ప్రస్తుతము చట్టరుమగ్గముకూడా స్వస్తి చెప్పు ఫెడల్ లూంవాడుకలోనికి తెచ్చినచో బాగుండునని శ్రీ లక్ష్మణ్ గారు సెలవిచ్చిరి. యీనాడు చేనేత గుడ్డలు మంచిరంగులతో నాణ్యముగా తయారు చేసితేగాని మిల్లుబట్టలతో పోటీ చేయగలడు- యీ ప్రణాళికలో చేనేత పరిశ్రమపయిన కేంద్ర ప్రభుత్వంవారు 75 కోట్ల నుండి ప్రత్యేకముగా 26 కోట్ల డబ్బు మాత్రం వినియోగించబడినది. కాని వచ్చేతృతీయ పంచవర్ష ప్రణాళికలో 600 కోట్ల రూపాయలు కుటీర పరిశ్రమలపయిన వినియోగమునకై కేంద్ర ప్రభుత్వము వారు కేటాయించారు అందులో నుండి దాదాపు 100 కోట్లరూపాయలయినా చేనేత పరిశ్రమకు ఉపయోగించునట్లు తగిన కృషి చేయగలమని వారు వాగ్దానిచ్చిరి. దేశంమొత్తంలో యీనాడుఅన్నికుటీరపరిశ్రమలకంటె చేనేత పరిశ్రమయే ప్రధానమయినది. అట్టి చేనేత పరిశ్రమను రక్షించుటకు మనమంతా మన సంఘ బలము పెంపొందించుటకు సాయశక్తులా కృషి చేయవలయునని ఉద్ఘాటించుతూ తమ ఉపన్యాసమును ముగించిరి.

శ్రీ కాయిని శ్రీశైలం జిల్లా చే. కాం. స- కార్యదర్శిగారు సహకార పద్ధతుల గూర్చి వివరించుచు పారిశ్రామికులు ప్రస్తుత పరిస్థితుల నెదుర్కొంటున్న సమస్యలను వారి ఆదర్శ భిమానముల సంఘంవైపు చూపుచున్న వాటిని కొనియాడుచు హరు తమతో సహకరించినచో సర్వ విధాలా కృషి చేయగలమని ప్రసంగించిరి.

శ్రీ మిర్యాలరాములు కార్యదర్శిగారు 1959 జూన్ అంతం బ్యాలన్ షీటు నివేదిక చదివి వినిపించిరి. అందులో యీ సంవత్సరపు నికర ఆదాయం (3)వేలుకలదని సంఘారంభము నుండి యింతవరకు [41] వేలాభం గడించినదని వినిపించుచు 1959-60 సంవత్సర బడ్జెటు అంచనా పట్టికను వినిపించి సభవారి ఆమోదము పొందనైనది. తర్వాత సంఘ పత్రి ఉత్పత్తి క్రింద [334] మగ్గములు మాత్రము తేలడినవి- సంవత్సరములో 11 సమావేశములు గావించినవని వెల్లడించారు. 1952 సం॥ వరకే ఆడిటు ఉర్గినది- తర్వాత ఇంతవరకు ఆడిటు కాలేదని తెలిపిరి- విమ్మట నూతనకార్యవర్గపు ఎన్నికలు యీ క్రింది ప్రకారంగా ఎన్నుకొనబడెను:-

[1] శ్రీ కిగం బుచ్చయ్య గారు అధ్యక్షులు, [2] శ్రీ బొల్లారాములు గారు ఉపాధ్యక్షులు, [3] శ్రీ కాయిని శ్రీశైలంగారు కార్యదర్శి, [4] శ్రీ మిర్యాల వెంకయ్యగారు కోశాధ్యక్షులు (సభ్యులు) (5) శ్రీ గురం ఎల్లయ్యగారు పలివెల, [6] శ్రీ చెరుకు యాదగిరిగారు పలివెల, (7) శ్రీ మిర్యాల లక్ష్మయ్య వీరయ్యగారు మునుగోడు, [8] శ్రీ యర్రమాద సత్తయ్యగారు పూనాండ, [9] శ్రీ గంజి వెంకయ్యగారు కొరటికల్ [10] శ్రీ తెల్లలచ్చయ్యగారు నిర్వసమెట్ల, [11] శ్రీ రాపోలు వీరయ్యగారు నిర్వసమెట్ల ఎన్నికైరి- యిట్టి మహాసభకు హోల్డ్ బ్లాంఇన్స్పెక్టర్ గారు గూడా విచ్చేశారు.

లేఖావళి

"బకాయ రకాలకు గడువు"

ఆర్యా!

విపరీత వర్షాలవల్ల తాలూకా ఇబ్రాహీం పట్టణపు చెరువుక్రిందవున్న గ్రామాలు దెబ్బతిన్నాయి. పక్షము చెందిన పంటలు నీళ్ళమయమైనాయ్... దెబ్బతిన్న గ్రామాలలో ముఖ్యమైనవి చర్లాపటేలుగూడెం, ఉప్పరిగూడెం, గర్లాగూడెం అనునవి తీవ్రపరిస్థితికి గురైనాయ్. లేపో మాపో కోయ దక్కుకున్న పంటలు చేతికి రాకుండా పోయినయ్. సుమారు 600 ఎకరాల చేనుగల భూమి ఇట్టి దురవస్థకు గురియైంది...తింటానికి తిండికరువైంది. రోజులు మహాకష్టముతో గడుస్తున్నయ్ కర్షకులకు. గోరుచుట్టుపై రోకలి పోటుగా, సత్వరమే బకాయ రకాలు చెల్లించవలసిందని తాలూకా తహసిల్దారుగారు హుకుం చేశారు. కొంచెం గడువు ఇవ్వాలనీ నష్టపడ్డ ప్రజలకోసం తహసిల్దారుగారికి మొర పెట్టుకొనగా, తన చేతుల్లో అట్టి అధికారము లేదంటూ సెలవిచ్చారు.

తింటానికి తిండిలేక, ఆకులతో మలమలమాడే ప్రజలు, ఈ సమయములో బకాయ రకాలు కట్టమంటే ఎక్కడినుంచి తెచ్చికట్టాలో! రెవిన్యూ పోర్టువారు పరిస్థితిని పరిశీలించి, పీడకర్షకులపట్ల దయచూపి, కనీసం ఆరునెలల గడువైనా ఇవ్వాలని కోరుతున్నాను. వచ్చే పంటల ఆనంతరం తప్పకుండా మా బకాయలను, తలాంటిని చెల్లించుకోగలము. అంతవరకు మాత్రము మాకు గడువు ఇవ్వాలనీ ప్రార్థిస్తున్నాము ఈ సమయంలో ప్రభుత్వంవారు నష్టపడ్డ వ్యవసాయదారులకు రసాయనిక ఎరువులు సప్లయి చేయాలని గూడా అభ్యర్థన.

ఇబ్రాహీంపట్నం 14-10 59 | ఇట్లు, బి. సుదర్శనరెడ్డి

భద్రతా మండలిలో జపాన్ భాశిచేసేస్థానం

వచ్చే సోమవారంనాడు భర్తీ

న్యూయార్క్, అక్టో 14

ఈ సంవత్సరాంతంలోగా భద్రతా మండలిలో జపాన్ సభ్యత్వకాలం పూర్తి అవుతున్నది. ఈ స్థానానికి మరో దేశం ఎన్నుకోబడవలసిఉన్నది- పోలెండ్, టర్కీ, యుగోస్లావియాలు దీనికై పోటీపడుతున్నాయి. బిటన్ సలహాపై వచ్చే సోమవారంవరకు జనరల్ అసెంబ్లీ ఈ స్థానాన్ని భర్తీ చేయడాన్ని వాయిదావేసినది- అసెంబ్లీ సభ్యత్వ రాజ్యాల ఓట్లలో మూడింట రెండువంతులు లభించిన గాని ఏ దేశమైనా ఈ స్థానానికి ఎన్నుకోబడదు.

మహిళా విద్యాభివృద్ధికి జాతీయ సలహాసంఘం

న్యూఢిల్లీ, అక్టో 14

మహిళా విద్యాభివృద్ధికి జాతీయ సలహాసంఘానికి అక్టోబరు 16వ తేదీన విద్యామంత్రి డాక్టర్ కె-ఎల్-శ్రీమాలి ప్రారంభించగలరు- బాలికలకు, యువతులకు అన్ని దశలలోనూ విద్యను గరపడానికి సంబంధించిన కార్యక్రమ నిర్వహణలో భారతప్రభుత్వానికి సలహా యివ్వడంకోసం 25 మంది సభ్యులతో శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ అధ్యక్షతను యీ జాతీయ సలహా సంఘం నియమించబడింది-

రెండు రోజుల పాటు జరుగనున్న యీ ప్రారంభసమావేశంలో బాలికా విద్యాభివృద్ధికి, మహిళావిద్యాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలనుగురించి మూడవ ప్రణాళికలో ప్రాథమిక విద్యాదశలోను, అంతకుపూర్వం అంతకుతరువాత కూడా అమలు జరుపవలసిన ప్రత్యేక కార్యక్రమాలను గురించి యువతులకు విద్యాబోధనకు అవసరమైన ప్రత్యేక సౌకర్యములను గురించి కూడా చర్చలు జరుగగలవు. ...—

ఇప్పగూడెం మండల కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు

జనగామ, అక్టో 14

మండల యూనిటు ప్రతినిధులందరు కలసి ఈ క్రింది కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు-

గంధె అంతయ్యగారు అధ్యక్షులు, యం- పుల్లయ్యగారు ఉపాధ్యక్షులు, బి- ఇంద్రసేనారెడ్డిగారు కార్యదర్శి, ఎం. తిరుపతయ్యగారు కోశాధ్యక్షులు.

నగర వార్తలు

ఆంధ్ర ప్రాచ్య కళాశాల

ఆంధ్ర ప్రాచ్య కళాశాల 13 వ తేదీన జరిగిన సాహిత్య సమావేశంలో సుప్రసిద్ధ పండితులు, కవులు అగు శ్రీ కట్టూరి సుబ్రహ్మణ్య దీక్షితులుగారు తాము నూతనముగా రచించిన "గురుకృపానందలహరి" అను సంస్కృత స్తోత్ర కావ్యమును పఠించిరి. సమావేశమునకు శ్రీమాన్ ఎన్. సి ఎస్. వెంకటాచార్యులు, శతావధానులు గారు అధ్యక్షత వహించిరి. శ్రీ దీక్షితులుగారి ప్రతిభను ప్రశంసించుచు అధ్యక్షులు సంస్కృత భాషాధ్యయన ఆవశ్యకతను ప్రస్తావించిరి. కళాశాలాధ్యక్షులు శ్రీమాన్ చలమచర్ల రంగాచార్యులుగారు కవిగారికావ్యనిర్మాణ చాతుర్యమును ఉగ్గడించి, కళాశాల పక్షమున శ్రీదీక్షితులుగారికిఅభివందనములు చెప్పిరి. ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనము, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, ఆచార్య శ్రీ జి.లక్ష్మీకాంతశాస్త్రి మొదలైన విద్వాంసులు ఈ సమావేశములో పాల్గొనిరి.

17 వ తేదీన నీటిసప్లయి ఆపుదల

ఈ దిగువ పేర్కొన్నస్థలాల్లో 17వ తేదీన నీటి సప్లయి ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటలవరకుఆపివేయబడుతుంది:

బజార్ ఘాట్, నారాయణగూడా, ఎం- ఎల్- ఏ- క్వార్టర్స్, హైదర్‌గూడా, ఆలిక్ రోడ్, చిరాగలీలైన్, ఫతేసుల్తాన్ లేన్, స్టేషన్ రోడ్, పబ్లిక్ గార్డెన్ రోడు, యీడెన్ గార్డెన్, కింగ్ కోఠిరోడు, చర్చ్‌రోడు, బోగ్గులకుంట-

చిక్కడపల్లి స్నేహసమాజము

చిక్కడపల్లిలోని స్నేహసమాజ ద్వితీయ వార్షికోత్సవము 12వ తేదీన ఆంధ్రభారత శ్రీ తాపి ధర్మారావు అధ్యక్షతన జరిగింది- శ్రీ సి- కృష్ణమూర్తి గత సంవత్సర నివేదికను చదివారు- పిదప శ్రీ జయంతి సత్యప్రభువు ప్రేక్షకులకు అధ్యక్షుని పరిచయము చేశారు- అధ్యక్షులు ప్రభుత్వపరంగా జరుగవలసిన సాంస్కృతిక కార్యక్రమాలపాలు నేడు స్నేహసమాజములాంటి సంస్థలు చేయుచున్నవని అభినందించారు- తరువాత స్నేహసమాజ నిర్వహణలో జరిగిన ఆటల పోటీల బహుమతుల ప్రదానము జరిగాయి- అటు పిమ్మట నృత్య, గాన, ప్రదర్శనములు "డిటెక్టివ్", "ఏకాంకిక", "విరివళం" అను ఏకాంకికా ప్రదర్శనలు జరిగాయి-

ఈ ఉత్సవం విజయ దశమి ఉత్సవముగా కూడా నిర్వహించబడింది.

నాయీ బ్రాహ్మణసభ

ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సభ 18 వ తేదీన ఫీల్‌ఖానాలోని వైశ్య భవనంలో దసరా సమ్మేళనాన్ని ఏర్పాటు చేసింది శ్రీయుతులు ఎం- జానకిరాం (అధ్యక్షుడు) పి- రామయ్య (ప్రధానకార్యదర్శి), కె- లక్ష్మయ్య, ఎ- కె-లక్ష్మయ్య, అంజయ్య, రాజయ్య, పెంటయ్య మొట్లాడారు-

ఆంధ్ర యువతీమండలి 24వ వార్షికోత్సవం

హైదరాబాద్, అక్టో 14

ఆంధ్రయువతీమండలి 24వ వార్షికోత్సవము శ్రీమతి ఇల్లిందల సరస్వతీ దేవి [ఎం-ఎల్-సి] అధ్యక్షతన 12 వ తేదీ సాయంత్రం జరిగినది.

శ్రీమతి వై- సీతాకుమారి [ఎం-ఎల్-ఏ] శ్రీమతి సరస్వతీదేవిని పరిచయంచేస్తూ ఆమె మండలి స్థాపకులలో ఒకరని తెలిపారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి నీలం వాగరత్నమ్మ సంజీవరెడ్డి సరస్వతీదేవిని పుష్పమాలాలంకృతుల నొనర్చిరి. కార్యదర్శిని శ్రీమతి ఎ-శ్యామలాదేవి వార్షికనివేదికను సమర్పించగా కోశాధ్యక్షురాలు కుమారి పి యామినీదేవి మండలి జమాఖర్చులను వినిపించిరి-

సభాధ్యక్షురాలు ఈమండలినిస్థాపించడంలో తామెదుర్కొనిన ఇబ్బందులను కొన్నిటిని తెలియజెప్పి "స్త్రీలు అబలలు కారు, కార్యదీక్షగలిగిన సబలురని" విశదీకరించిరి. తరువాత శశి విహార్, మండలిస్టాఫ్ వారు శ్రీమతి ఎ. శ్యామలాదేవిని ఆంధ్రప్రదేశ్ సంఘసేవ సలహాసంఘ అధ్యక్షురాలుగా నియమింపబడినందులకు సన్మానించిరి.

శ్రీమతి కాజ జానకి రామవాధం కుమారి రాజమణి వీడాకచ్చేరి, గాత్రకచేరిని జరిపిరి. సహాయ కార్యదర్శిని శ్రీమతి ఆవుల జయప్రదా పాంబశివరావు వందనసమర్పణ చేసిరి.

అక్రమ కాపుసారా పట్టుబడి

ఇల్లెందు, అక్టో 14

ఇల్లెందు బ్యాటెన్ ఫిట్ ప్రాంతాన కె- లక్ష్మిబాయి గృహమును సోదా చేయించగా 11 సీసాల సారాయి పట్టుబడినది- యీ అక్రమ సారాయి తయారు చేయబడుచున్న అచూకీ కంట్రాక్టర్ బాలగౌడు మరియు అబ్కారీ సబ్‌యిన్‌స్పెక్టర్ జమాలుద్దీన్ జరిపించారు.

ఇచ్చట యింకా కొందరి గృహములు సోదాజరువనున్నట్లు తెలుస్తుంది.

ముడిసరుకు లదిగుమతి

హైదరాబాదు, అక్టో 14

తమ ఫ్యాక్టరీలో ఉపయోగార్థం నుడి సరుకులు, రసాయనిక పరికరాలు విడిభాగాలు మొదలగు వాటిని దిగుమతి చేసుకోదలచిన చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లు ఆయాజిల్లాల పరిశ్రమలు వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరుకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు పెట్టవలెనని తెలుపడమవుతున్నది.

హైదరాబాదు, సికింద్రాబాదుజంట నగరాలలోని చిన్న తరహా యూనిట్లు హైదరాబాదులో ఫత్లేసుల్తానలో లేదు లోగల పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరుకు దరఖాస్తులు పెట్టుకోవలెను. దరఖాస్తులను స్వీకరించడానికి చివరిరోజు 30-11-1959వ తేదీ ఉన్నది. దిగుమతికి 30-10-59వ తేదీ చివరిరోజు.

వైద్య—సాంఘిక కార్యకర్తల శిక్షితుల పరీక్షా ఫలితాలు

హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో 1959 సెప్టెంబర్ నెలలో జరిగిన వైద్య—సాంఘిక కార్యకర్తల శిక్షితుల పరీక్షలో యీ క్రింది అభ్యర్థినులు ఉత్తీర్ణులైనారు. వారిపేర్లు ప్రతిభాక్రమంలో ఇవ్వడమైనది-

శ్రీమతి సుల్తానా కిశ్వాని, కుమారి వహీద సుల్తానా, కుమారి లక్ష్మీకాంతం, కుమారి రజియా ఆక్రమ్, కుమారి ఎస్. ఫ్లోరెన్స్, కుమారి ఖైసెల్ జెహాన్.

కలమళ్ళ గ్రామంలో అదనపు పోలీసు బలగం

కడపజిల్లా కమలాపురం సబ్ తాలూకాలోని కలమళ్ల గ్రామంలో అశాంతి పరిస్థితి ఏర్పడినందున ఆ ప్రాంతంలో 15-10-59వ తేదీనుంచి ఆరు నెలలపాటు అదనపు పోలీసు బలగాన్ని అట్టిపెట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది.

బియ్యం చిల్లర అమ్మకం ధరలు

జంటనగరాలలో చౌకదుకాణాల ద్వారా పంపిణీకాగాను ఇవ్వబడిన మొలకొలుకులు బియ్యం అమ్మడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ క్రింది విధంగా చిల్లరధరలు నిర్ణయించింది:

1 హైదరాబాదు రైల్వే స్టేషను వద్దనరకు విడుదలకు తీసుకోబడు ధర ఒక మణుగుకి రూ. 23-38

2 హైదరాబాదులోని ప్రభుత్వ గిడ్డంగులవద్ద సరకు విడుదలకు తీసుకోబడుధర మణుగుకి రూ. 23-75

3 వినియోగదారులధర మణుగుకి రు- 24-25 (ఒక సేరుకి 0-61 న-పైలు

ఆర్థికేతర సమస్యలపై శ్రీ మురార్జీ అభిప్రాయాలు

లాస్ ఏంజిల్స్, అక్టో 14

టిబెట్‌మీద తనకు సార్వభౌమాధికారం ఉందన్న చైనా అభిప్రాయము భారతదేశం సాధారణంగా పరిశీలిస్తున్నదని భారతార్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి ఒక విలేఖరుల గోష్ఠిలో నిన్న ఇక్కడ అన్నారు- టిబెటు సమస్యపై ఓటింగులో ఇండియా ఎందుకు పాల్గొలేదుఅని ఒకప్రశ్న వేయబడగా శ్రీ మురార్జీ చైనాగాని, టిబెటుగాని ఐక్యరాజ్య సమితి సభ్యరాజ్యాలు కావనీ చైనా ఇండియా చైనా దృక్పథాన్ని అంగీకరిస్తున్నదనిఅందువల్ల ఇండియా ఓటింగ్‌లో పాల్గొలేదనీ అన్నారు-

ఇండియా- చైనా సరిహద్దుల్ని గురించి ఒకప్రశ్నకు జవాబుగా శ్రీ నెహ్రూ చైనా 40 వేల చదరపు మైళ్ళ ప్రదేశాన్ని కోరుతున్నదనీ గత పదేళ్ళుగా యీప్రదేశం భారతదేశంలోనిదిగానే ఉన్నదని సరిహద్దు వివాదంపై తాము చర్చించడానికి సిద్ధమేగాని చైనా సేనలు ఆప్రాంతంలో ఉండగా మాత్రం కాదు అని అన్నారు-

గార్ల కమ్యూనిస్టుల దౌర్జన్యం

ఆర్గురు కాంగ్రెసు వారికి గాయాలు

[స్వ-వి]

ఖమ్మం, అక్టో 14

గార్ల కమ్యూనిస్టులు అకస్మాత్తుగా డోర్నకల్ వెళ్ళి వస్తూవున్న కాంగ్రెసువారిపైబడి యీనెల 11వ తేదీన దౌర్జన్యము చేశారు- ఆరుగురు కాంగ్రెస్ వారికి తీవ్రంగా దెబ్బలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూవున్నారు-ఈవిషయం జిల్లా కాంగ్రెసునకు చేరగానే శ్రీ కోటవున్నయ్య, మల్లెల వెంకటేశ్వరరావులు గార్ల వెళ్ళి విషయములను స్వయంగా పరిశీలించి దెబ్బ తగిలిన కార్యకర్తలను పరామర్శించివచ్చారు-

102 గంటల నిర్విరామ సైక్లింగు

ఐదురోజుల నిర్విరామ సైక్లింగ్ అనంతరం శ్రీ బాబూరావు అనే యువకుడు 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు 102 గంటల అనంతరం సైకిలు నుండి క్రిందకు దిగాడు. శ్రీ బాబూరావు సైకిల్ ప్రదర్శన జరిగిన ప్రతిరోజు దాదాపుపూర్తివర్షం అని చెప్పవచ్చును. చివరిరోజు అసంఖ్యాకప్రజలు పూలహారాలతో పారితోషికాలతో సత్కరించారు. శ్రీ బాబూరావును సైకిల్ నుండి జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా క్రిందకు దించి వారిని అభినందించారు. జిల్లా కాంగ్రెస్ కమిటి పక్షంగా 10 రు-లు విరాళం ఇచ్చారు

ప్రప్రథమంగా నెహ్రూకు వేంకటేశ్వరుని దర్శనం

తిరుపతి అక్టో 14

భారత ప్రధాని శ్రీ నెహ్రూ తిరుపతిని సందర్శించడం నిన్ననే మొదటిసారి జరిగింది- ఆయన స్వర్ణ విమానాన్ని [గోపురం], శ్రీ వేంకటేశ్వర విగ్రహాన్ని దర్శిస్తూ గుడిలో 15 నిమిషాలు గడిపారు-ఆయనయీసందర్శనం గా జరిగిన ప్రత్యేక అర్చనను కూడా తిలకించారు- దేవస్థానంవారు నెహ్రూకు చెమ్కి దుస్తులు బహూకరించారు- ప్రథమద్వారం వద్ద ఉన్న విజయనగర సామ్రాట్టు కృష్ణదేవరాయులు, ఆయన ఇరువురు దేవేరులకంచు విగ్రహాల్ని కూడ నెహ్రూ కొన్ని నిమిషాలపాటు పరిశీలించారు-

సింగపూరుకు దిగుమతి అయ్యే ఇంగ్లీషు సాహిత్యం

పరిశీలన తర్వాతనే ప్రజలకు విడుదల

సింగపూర్, అక్టో 14

సింగపూరుకు దిగుమతి చేసుకొనబడే ఇంగ్లీషు పత్రికలన్ని మొదలు తనఖీ చేయబడిన తర్వాత గాని వచ్చే శుక్రవారంనుండి విడుదలచేయబడవు

ఇంగ్లీషుదినపత్రికలు, వార, మాస తదితర పత్రికలు అవాంఛనీయమైన పత్రికరణల అర్డినెన్సును అనుసరించి పరిశీలించడం జరుగుతుంది.

స్పీకర్ ప్రకటనకు గోస్వామి జవాబు

హైదరాబాద్, అక్టోబర్ 14

ఆంగ్లో ఇండియన్ హాటల్ సమ్మేళనం కార్యదర్శి దేవేంద్ర కుమార్ గోస్వామి నేడొక ప్రకటన చేస్తూ ఆ సమ్మేళనం పేరు, ఆశయం విషయమై తాము రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుకు తెలియజేయకుండా దాదాపు లనిగాని, ఆయనను మారుతోవను పట్టించాలనిగాని ప్రయత్నం చేయలేదన్నాడు, శ్రీ వందేమాతరం రామచంద్రరావు "ఇంగ్లీషు బహిష్కరణ" అనే తెలుగు మాటను ఉపయోగించినట్లు గోస్వామి పేర్కొన్నాడు.

దివాన్ దేవిడి వద్ద
గొప్ప వేలం
18-10 1959 ఆదివారం
ఉదయం 10-00 గం॥

పెద్ద మొత్తములో గల రంగూన్ టీక్‌వుడ్ దూలములు, రాట్టర్లు, తలుపులు, కిటికీలు, ఐరన్ షీట్లు, ఇనుపదూలములు, గర్డర్లు మరియు అనేకములైన నిర్మాణ వస్తువులు, ఫర్నిచర్ శాకిరీ, డ్యూరీలు, సైకిళ్ళు, ఎలక్ట్రిక్ పంఖాలు, మిలిటరీవారు ఉపయోగించిన పెద్దమొత్తపు ఫర్నిచర్ సమాచారశాఖవారుఉపయోగించిన మోటారు భాగములు, టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు తదితర అలంకరణ వస్తువులు, గూడ గలవు.

అక్టోబర్ 17 శనివారము తరిగి
జె. మూసా & సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 5111.

8 వ అసిస్టెంట్ జడ్జి, సిటీసివిల్ కోర్టు, హైదరాబాద్.

ఒ. ఎస్. నెం. 551 of 1958,

శ్రీ సయ్యద్ షాబుద్దీన్ ... వాది.
మరియు
1. బి. వరసింహా
2. సయ్యద్ మూసా వల్ద్ సయ్యద్ దిలావర్
3. ఈశ్వరమ్మ భర్త పద్మారావు & 8మంది } ప్రతివాదులు.

వాది హక్కు భుక్తములోవున్న స్థలములకు పైన పేర్కొనబడిన ప్రతివాదులు అభ్యంతరము పెట్టుచున్నందున అట్టి అభ్యంతరములను తీర్చాలని తన హక్కునకు ఆటంకములులేకుండా చేయుటకొరకు వాది యీ కోర్టులో సూట్ పైలుచేసియున్నాడు. కావున అట్టి కేసు 20-10-1959 తేదీన యీ కోర్టులో విచారణ జరుపబడును.

1958 నవంబర్ 27 వ తేదీన కోర్టు వుత్తరువు ప్రకారము మధ్యకాలములో నోటీసు జారీచేయబడియున్నది.

వై. రామిరెడ్డి,
ప్రతివాదితరపు వకీల్, హైదరాబాద్.

దీపావళి పండుగకు
వసంతైన ఆకర్షణీయ నూతన డిజైనుల కొత్తస్టాకు కొనండి;
సర్ సిల్క్ దుస్తులు
తమ అభిరుచులకు తగిన అందమైన దుస్తులు.
రుంగ్టా & కంపెని
పత్తర్ గట్టి, హైదరాబాద్, ఫోన్: 5560 | మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 74291
(A. A)

బ్యాడ్ మింటన్ అభిమానులకు శుభవార్త!
అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన బ్యాడ్‌మింటన్ ఛాంపియనులను
రాజస్థాన్ క్లబ్‌లో చూడండి
3. వ గోల్డ్ మెడల్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనుచున్నారు.
ఎ. పి. బి. ఎ. పోషకత్వముక్రింద
సరోజినీదేవి వాయుడు హాల్, రామ్‌కోటి, హైదరాబాద్.
టికెట్లుకొని మీ సీట్లను రిజర్వుచేసుకోండి.
-టికెట్లు లభించు కేంద్రములు:-

మురారిలాల్ పిట్టి, C/o ఆర్. బి. మోహన్‌లాల్ బన్సీలాల్, బేగంబజార్, ఫోన్: 4542.	మదన్‌లాల్ బద్రిక, C/o ఇండియా ఏజన్సీస్, మహబూబ్‌గంజ్, ఫోన్: 5227.	నందకుమార్ అగర్‌వాల్, బద్రికాకాలేజి, నాంపల్లి, స్టేషన్ రోడ్, ఫోన్: 34380.
సెంట్రల్ స్టూడియో బషీర్‌బాగ్, హైదరాబాద్, ఫోన్: 2355.	సెంట్రల్ స్టూడియో పత్తర్ గట్టి, ఫోన్: 5655.	క్వాలిటి పార్కులేన్, సికింద్రాబాద్, ఫోన్: 6962.

(A. A)

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Goikonda Publications Ltd at the Golkonda Patrika Printing Press Hyd(A.P.)

రేపు మధ్యాహ్నం 12-15 గం॥ నుండి
ప్రారంభం
1959 సంవత్సరములో నూతన నటి ఆపాపారిఖ్‌తో చిత్రించిన ఉత్తమ చిత్రం
అద్భుతసన్నివేశములు ఆకర్షణీయ నృత్యములతోనిండిన ఉత్తమ వినోదరస చిత్రము.
ఫిల్ మాలయవారు సమర్పించు
దిల్ దేకే దేఖో
17 సం॥ పడుచు బాలికచే కూర్చబడిన ఇంపైన సంగీతము విని ఆనందించండి!



తా: సమ్మిళకపూర్, ఆషాఫారెఖ్, సులోచన, రాజ్ మెహర.
ముంతాజ్ అలి, సురేందర్, నూతనసటులు: సిద్ధు & మాలిక.
దర్శకత్వం: సంగీతం: లిరిక్స్:
నసీర్ హుసేన్. ఉషా ఖన్న. మజ్రూసుల్తాన్‌పూరి.
ప్యాలెస్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
రెండు టాకీసులలోను ప్రతిరోజు 4 ఆటలు:
12-15, 3-15, 6-30, 9-30
[Trupix] —చిత్రకళావిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారము
అనుపమ్ చిత్రా వారి
* సంతాన్ *
తా॥ రాజేంద్రకుమార్, శామిసికదం, నజీర్ హుస్సేన్, డేవిడ్, బాలనటి అశ్విని, కొత్తనటి రీటారాయ్.
కథ: దర్శకత్వం: సంగీతం:
పండిట్ ముఖరంకర్మ. జ్యోతిస్వరూప్. దత్